Published from Kadapa
RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

కావలెను
లోకల్ RNI కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు కడప జిల్లాలో జిల్లా బ్యూరో ఇంచార్జ్ ,మైదుకూరు, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాలకు నియోజకవర్గ ప్రతినిధులు కావలెను.
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి.
చీఫ్ ఎడిటర్
95021 16677

కడప KADAPA
సంపుటి:01 | సంచిక:229 | శనివారం | జులై 26, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.229 | Saturday | 26 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




-ఆ ధర్మసత్రమంతా ధర్మమేనా...?
-గోడలు పదిలమేనా..?
-పదిలంగా ఉంటే ఆ పోట్లెందుకో..!
-పై కప్పుకు ఇంకో కప్పు ఎందుకు వేసినట్లో...
-వంద సంవత్సరాలు అయినా శిథిలావస్తకు రాలేదా...!
-రాకపోతే మంచిదే... వస్తే...?
-పట్టణ ప్రణాళిక శాఖ పూర్తిగా పరిశీలన చేసిందా...
-ఒక వేల పైన పటారం.. లోన లొటారమయితే...

# ఆనంద...నిశ్చలా నంద... కౌతాపూర్ణానంద..!

ఇంకెన్ని సంవత్సరాలైన ఉండొచ్చని నిర్ధారించారా...
దేవాదాయ శాఖ దారి తప్పిందా...
ఆ నిర్మాణం గట్టిదయితే పర్వాలేదు...
ఓట్టిదయితే పోయే ప్రాణాలెన్నో...
వందలాది మంది వస్తుంటారు..
పోతుంటారు...
ప్రమాదం జరిగితే వచ్చే పోయేవారికి
ప్రమాదం వస్తే...
పాటల మాటున ఎన్నో పొరపాట్లు
జరిగాయి...
సిగపట్లకు నిలయంగా ఇప్పటికే పేరుంది...
ఆ సిగపట్లు ఎందుకు జరిగాయి...ఎందుకు
ఎఫ్ ఐ ఆర్ లు అయ్యాయి...
ఇంకా బైటికి రానివి ఎన్నో మరెన్నో
ఉన్నాయా...
ఆ రెండు ఎఫ్ఐఆర్లతో
అక్కడ జరుగుతున్నదేమిటీ..
ఆ కౌతా లో మాజీ తాజా ప్రభుత్వ
అధికారులూ ఉన్నారు...
ప్రభుత్వాలు పురాతన భవనాల్లో
ఉండద్దని అంటున్నారు...
వాతావరణం మార్పు ..అకాల వర్షాలుకు
అప్రమత్తం అంటున్నా...
శతాబ్దం దాటుతున్న
ఈ సత్రం నిర్మాణలలో నివాసం
నిశ్చలమేనా...
నాటే జేసీ పరిశీలన రిపోర్ట్ అంతా
లోపభూయిష్ట మేనా...
మున్సిపల్ అధికారుల పరిశీలన
చేసిందెప్పుడు..నిర్ధారించిదేమిటీ...
అంతా బాగుంటే ఓకే లేదంటే ...?
కళాకారుల ప్రాణాలతోతో చెలగాటమేల..
అద్దెల కోసం అన్యాయం చేయడం లేదుగా...
ధర్మసత్రంలో అన్నీ ధర్మాంగానే ఉన్నట్లేనా...
అంతా ధర్మమే అయితే కరెంట్
కోతలెందుకు...
మీటర్ల మాటున జరుగుతున్న మాయేమిటీ...
ఆ గదుల్లోనే దీపాలు ఆర్పేదెందుకు...
ఈ గదుల్లో దీపాలెందుకు
వెలుగుతుంటాయి...
గది గది లో దాగి ఉన్న గోప్యతేమిటీ...
(రామమోహన్ రెడ్డి)

వాతావరణ మార్పులు ముందస్తు రుతు పవనాల కారణంగా రోజువారి భారీ కురుస్తున్న భారీ వర్షాలతో

మిగతా 2లో..



# 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం..

**పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు**

**పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుందన్న చంద్రబాబు**

**ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ - పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

మిగతా 2లో..

## ఉభయ సభలు వాయిదా .. జులై 28న ఆపరేషన్ సిందూర్‌పై చర్చ



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే.. చర్చ జరిపేందుకు అనుమతినివ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది.

మిగతా 2లో..

## పదవీ విరమణ తర్వాత ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించను : సిజెఐ



న్యూఢిల్లీ : పదవీవిరమణ అనంతరం తాను ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించబోనని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి పేర్కొన్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని తన స్వస్థలమైన దారాపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన పదవీ విరమణ తర్వాత తాను ఏ ప్రభుత్వ పదవిని అంగీకరించకూడదని నిర్ణయించుకున్నాను. పదవీవిరమణ తర్వాత తనకు అధిక సమయం లభిస్తుంది.


మిగతా 2లో..



2

## 2040 నాటికి శాటిలైట్స్ 3 రెట్లు పెంపు

- 2035నాటికి అంతరిక్ష కేంద్ర నిర్మాణం పూర్తి: ఇస్రో చీఫ్



2

## నేడు గోవా గవర్నర్ గా అశోక్ గజపతి రాజు ప్రమాణ స్వీకారం



2

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది

- 365 రోజులూ రెడీగా ఉండాలి : CDS అనిల్ చౌహాన్

365 రోజులూ, 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని భారత సైన్యానికి సూచన




## రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్

న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పి.సి.మోడీని రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల కమిషన్ (ఇసి) శుక్రవారం నియమించింది. సాధ్యమైనంత త్వరగా ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు ఇసి బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. సాంప్రదాయం ప్రకారం.. లోక్ సభ సెట్రకరీ జనరల్

మిగతా 2లో..

# కోటెన్న...ఏమిటన్నా ఈ కక్కుర్తి...?



షెడ్ వేసుకో..
చూసుకుంటానన్నావ్..
ఇప్పుడేమో అబ్బే
తెలియదంటే ఎలా అన్నా..
కాసులిస్తే ఒక రకం...
లేదంటే ఇంకో రకమా..?
కమిషన్ ల బాపతి ఇంకా
పోలేదను కుంటా...
దర్గా భూముల్లో బాగానే
దండుకున్నావుగా...
నాటి అవినీతి అధికారి
గంధం ప్రసాద్ తో బాగానే
బ్యాగులు... భాగాలు
పంచుకున్నారు గా..
ఆ ప్రభుత్వం లో అంతా
అమ్యామ్యా లేగా...
కూటమి ప్రభుత్వం లో
కమీషన్ అంటే ఎలా కిరికిరి
రెడ్డి...
43 డివిజన్ అంటేనే అందరి
నోళ్ళలో నానుతుందిగా...
కార్పొరేటర్ అంటే కట్టడాల
కమిషన్ ఇవ్వాలా...
మీకు కప్పం కడితే
కార్పోరేషన్ అనుమతి
అక్కర్లేదా...
మీ కొంపల కోసం ఇంకెన్ని
కొంపలు కూలదోస్తారు...
ఇంకెంత కాలం ఈ కమిషన్
ల వ్యాపారం...
కాలం మారింది రెడ్డి... ఇది
కూటమి ప్రబుత్వం...
అయినా మీకు వాటాలు
వస్తున్నాయి గా...
బ్రోకర్ భార్గవ్ బాగానే డీల్
చేస్తున్నాడు గా....భవాని
పురం 30 ప్లాట్ కు ఎన్ని
తిప్పలో గా...
ఓ కిరీ కిరీ రెడ్డి...
ఏమిటీ కమిషన్ ల గోల...
ఎవరా కిరికిరి రెడ్డి...
ఏమిటా కిరికిరి పనులు...

పూర్తి వివరాలు మీ ప్రజాభూమి లో..



## పదవీ విరమణ తర్వాత ఏ ప్రభుత్వ పదవినీ స్వీకరించను

మొదటిపేజీ తరువాయి

దారాపూర్, అమరావతి మరియు నాగ్‌పూర్‌లలో ఉండేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయి పదవీ విరమణ చేయనున్నారు. గ్రామానికి చేరుకున్నజస్టిస్ బి.ఆర్. గవాయికి ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. తన తండ్రి, కేరళ, బీహార్‌ల మాజీ గవర్నర్ ఆర్.ఎస్.గవాయి స్మారక చిహ్నం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం దారాపూర్ వెళ్ళే మార్గంలో తన తండ్రి పేరు మీద నిర్మిస్తోన్న భారీ గేటుకు శంకుస్థాపన చేశారు.

శుక్రవారం సాయంత్రం అమరావతి జిల్లాలోని దర్యాపూర్ పట్టణంలో ఒక కోర్టు భవనాన్ని ప్రారంభించనున్నారు. అలాగే శనివారం అమరావతి జిల్లా సెషన్స్ కోర్టులో టి.ఆర్. గిల్డా మెమోరియల్ ఇ-లైబ్రరీని ప్రారంభించనున్నారు.

# సంపాదకీయం

## టికెట్ ఇచ్చినా.. ఇవ్వకపోయినా బరిలో 'బాలినేని'..



రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త సవాళ్లను సృష్టించను న్నాయి. ముఖ్యంగా ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గం రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన తాజా ప్రకటన స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఒంగోలు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని, ఒకవేళ జనసేన పార్టీ టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా అయినా ఎన్నికల బరిలో నిలుస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన ఆయన రాజకీయ వ్యూహాన్ని, భవిష్యత్ కార్యాచరణను తెలుసుకోవ డానికి ఆసక్తిని రేకెత్తిస్తోంది.

బాలినేని శ్రీనివాసరెడ్డి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి, 2004లో ఎమ్మెల్యేగా గెలిచి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణానం తరం, ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి, సుదీర్ఘకాలం అక్కడే కొనసాగారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ, రాజకీయంగా చురుకుగానే వ్యవహరిస్తున్నారు. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో బాలినేని జనసేన పార్టీలో చేరడం, ఇప్పుడు జనసేన టికెట్ లభించకపో యినా ఒంగోలు నియోజక వర్గం నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనే నిర్ణయాన్ని వెల్లడించడం రాజకీయంగా వేడి పుట్టిస్తోంది. ఇటీవల కాలంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ తో బాలినేనికి విభేదాలు తీవ్రస్థాయికి చేరినట్టు సమాచారం. వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో వాతావరణం నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఇదే సమయంలో మార్కాపురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బాలినేని హాజరుకావడం కూడా రాజకీయంగా కీలక సంకేతాలు పంపుతోంది. "తాను ఒంగోలు నుంచే పోటీ చేస్తాను" అన్న బాలినేని వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో మారుమూల కోణాలను తెరపైకి తెచ్చాయి. జనసేన అధిష్టానం ఆయనకు టికెట్ ఇవ్వదా? లేక రాజకీయంగా మరో కొత్త పరిణామం చోటుచేసుకుంటుందా? అన్నది వేచి చూడాల్సిందే. అయితే, ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పొచ్చు. బాలినేని రానున్న ఎన్నికల బరిలో ఉండబోతున్నార న్నది ఇక అనుమానాలకు తావులేని విషయం. ఒంగోలు రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయో చూడాలి.

## ఆనంద...నిశ్చలా నంద....కౌతాపూర్ణానంద..!

మొదటిపేజీ తరువాయి

ఆకస్మిక వరదలు ,పిడుగులు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పాత భవనాల్లో కానీ ,చెట్లు ,శిథిలావస్థకు చేరిన నిర్మాణాల సమీపంలో ఉండకూడదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కారణం ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నిర్మాణం ఎప్పుడు కూలిపోయి ఎంత మంది దుర్మరణం చెందుతున్నారో ఎవరూ కూడా ఊహించని రీతిలో ప్రస్తుత పరిస్థితిలు ఎదురవ్వడం సర్వసా ధారణం అయింది. మారుతున్న పరిస్థితులు దృష్ట్యా వందల సంవత్సరాల నిర్మాణాలు పదిలంగా ఉన్నా పది సంవత్సరాల నిర్మాణాలు కూడా కుప్పకూలి పోతున్నాయి.

అది కాలవైపరిత్యమా లేక కలికాలమా ,పొగాలమా అన్నది అర్థం కానీ స్థితిలో ప్రస్తుతం ప్రజలు జీవనం సాగిస్తున్నారు.ఇది అక్షర సత్యం గా నిలుస్తున్నాయి. అయితే శతాబ్దం దాటిన కౌతా పూర్ణానంద ధర్మ గోడలు పదిలంగా ఉన్నాయా..పడిపోతాయా అన్నది నిర్ధారించింది ఎవరూ అన్నది ఇప్పుడు ప్రశ్నర్థకంగా మారింది.దీనికి సంబంధించిన వివరాలు ఓ సారి పరిశీలిస్తే... "మేడి పండు చూడ మేలిమైనుండు పొట్టవిప్పి చూడ పురుగులుండు"అన్న చందాన కొన్ని సంఘటనలు ఉంటున్నాయనేది యాదార్థం. నిర్మాణం ఎంత బలంగా నిర్మించిన ఆ నేల స్వభావం ,అనుకూలత ప్రతికూల ప్రభావం వల్ల ప్రసిద్ధ దేవాలయ గోపురాలు కూడా కుప్పకూలి పోతున్నాయి. అయితే ఇక్కడ బెజవాడలో గాంధీనగర్ లో 1926 లో కౌతా పూర్ణానంద ధర్మసత్రం దాతల సహకారం తో ఒక కళా వేదిక అందుకు అనుసంధానంగా కొన్ని గదులు నిర్మించారు.బెజవాడ కళలకు నిలయం కావడంతో కళల ప్రోత్సాహకం కోసం కళాకారుల విశ్రాంతి కోసం,గ్రామీణ ప్రాంతాల్లో ఆనాటి నుండి ఈ నాటి వరకు అంతరించిపోవడానికి అతి సమీపంలో ఉన్న గద్య పద్య నాటక పరిచయ కార్యక్రమం అందుకు తగ్గ మెలుకువ లు నేర్పుటకు ఈ కౌతాపూర్ణానంద ధర్మసత్రం లో ఇప్పటికి జరుగుతూనే ఉంటాయి.అయితే గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ అనేక రకాల గొడవలు జరగడం ఎదురుగా ఉన్న పోలీస్ స్టేషన్లో పంచాయతీ లు పెట్టడం కేసులవరకు వచ్చి రాజీలు కుదుర్చుకుని ఈ రాజీలలో లక్షల రూపాయల సెటిల్మెంట్ లు కూడా ఆనాడు చేసిన సందర్భాలు ఉన్నాయి.అయితే ఇక్కడ ప్రధానంగా చెప్పవలసిన విషయం ఏమిటంటే పోట్లాట కు పోలీసు కేసులకు కారణమమైన వారంతా కూడా సహజ గాయకులు కాకపోవడం విశేషం.

వారంతా స్వరాలు రాక చేతి నరాలు చూడటానికి ఉన్న ఓ స్వర శిల్పి అని చెప్పుకునే ప్రకృతి గురువు దగ్గర రాగాలు నేర్చుకుని ఈ కౌతా పూర్ణానంద కళావేదికలో కార్యక్రమంలో పాల్గొని వీరి రాగాల అనురాగాలను అలపిస్తూ చివరికి వారికే వారే అక్కడ జరుగుతున్న కొన్ని వ్యవవహారాలలో మునిగితేలిపోయి మీదికి సమస్యలు తెచ్చుకోవడం జరిగింది.అయితే ఇక్కడ ప్రధాన అంశమేమి టంటే ఏ సదుద్దేశంతో ఆ నిర్మాణం జరిగిందో దానికంటే ఇతర కార్యక్రమాలకు నిలయంగా మారిందనేది బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థాపకుడి ఉద్దేశ్యం పక్కదోవ పడుతున్నా పర్యవేక్షణ బాధ్యత తీసుకున్న పెద్ద మనుషులు కేవలం అక్కడి పైసల రాబడి కోసం ప్రాకులాడటం తప్ప ఇంకేమి జరిగినా సంబంధం లేదని ధోరణి అక్కడ స్పష్టంగా కనిపిస్తోందని కొందరి కళాకారుల ద్వారా తెలుస్తోంది. అందువల్ల సమాజం సిగ్గు పడే విధంగా కళలకు నిలయమైన పవిత్ర వేదిక సాక్షిగా ఆడపడుచులు సిగపట్లు పట్టుకుని పోలీసు కేసుల వరకు వెళ్లడం వెనుక ఉన్న కొన్ని దుష్ట శక్తులు అక్కడ ఉన్నాయనేది ఈ కేసులను బట్టి తెలుస్తుంది. మరి ఇలాంటి సందర్భం...వంద సంవత్సరాలు పూర్తి కాబోతున్న ఆ నిర్మాణానికి కొత్తగా అందాలు తెచ్చేలా కొత్త పైకప్పు, వాటికింద పోట్లు వేసినంత మాత్రనా ఎడతెరిపిలే కుండా కురుస్తున్న భారీ వర్షాల కారణం గా భారీ ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహించాల్సి వస్తుందని కొంతమంది పేద కళాకారుల నుండి వాదన వినిపిస్తోంది.

అంతా పదిలంగా ఉంటే మారుతున్న కాలానికి అనుగుణంగా కరెంట్ మీటర్లు ఎందుకు మార్చలేదు...ఆ గదుల్లో నే కరెంట్ కోత లెందుకు ఉంటున్నాయి...ఈ గదుల్లోనే కరెంటెందుకు కోత ఉండటం లేదని గది గదికో న్యాయం ఎందుకనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే నిర్మాణం ను గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించి ఇచ్చిన నివేదికలు ఏమయ్యాయి... పూర్తి స్థాయి అధికారం బాధ్యత ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏ దారి ఎవరి దారిలో నడుస్తుందనే బహిరంగ ఆరోపణలు కూడా వినిపి స్తున్నాయి. ఇంకోక విషయం ఏమిటంటే అక్కడ జరిగిన సందర్భాన్ని బట్టి నమోదు కాబడిన రెండో కేసులోని అంశాలను పరిశీలిస్తే అట్లే అర్ధమవుతుంది అక్కడ జరుగుతు న్నదేమిటో... ఇప్పటికయినా పురపాలక శాఖ లోని పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్ విభాగ నిపుణులు ఈ పురాతన బిల్డింగ్ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కళాకారులు కోరుకుంటున్నారు.

## 2040 నాటికి శాటిలైట్స్ 3 రెట్లు పెంపు

### - 2035నాటికి అంతరిక్ష కేంద్ర నిర్మాణం పూర్తి: ఇస్రో చీఫ్

న్యూఢిల్లీ:భూ కక్ష్యలో భారత్‌కు ఉన్న ఉపగ్రహాల సంఖ్యను 2040 నాటికి 3రెట్లు పెంచనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. 'భారత అంతరిక్ష కార్యక్రమం- విజయాలు, సవాళ్లు, భవిష్యత్ దృక్పథం'పై హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రస్తుతం ఉన్న 55 శాటిలైట్ల సంఖ్యను మరో మూడేళ్లలో భారీగా పెంచనున్నట్టు చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా

భారతదేశం 2040 నాటికి స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయల విషయంలో ఏ ఇతర అభివృద్ధి చెందిన దేశానికి తీసిపోదని ఇస్రో ఛైర్మన్ అన్నారు. ఈ ఏడాది 12 రాకెట్ ప్రయోగాలకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు చెప్పారు. నాసా-ఇస్రో సంయుక్తంగా తయారు చేసిన సింథటిక్ ఎపర్చర్ రాడార్‌ను జులై 30న జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 (GSLV- F16) ద్వారా ప్రయోగించనున్నట్టు పేర్కొన్నారు.

2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రం

భారత్ కోసం సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించుకోవాలన్న లక్ష్యంతో ఇస్రో పనిచేస్తోందని నారాయణన్ తెలిపారు. 2035 నాటికి అంతరిక్ష కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేసి, 2028లో మొదటి మాడ్యూల్‌ను కక్ష్యలోకి ప్రవేశపెడతామని పేర్కొన్నారు.

బిజినెస్ కూడా చేస్తాం!

అంతరిక్ష రంగంలో సంస్కరణల విషయంపై కూడా ఇస్రో ఛైర్మన్ మాట్లాడారు. ఇస్రో గతంలో సర్వీస్ మోడల్ ఆధారంగా పని చేసేది. కానీ ఇప్పుడు వ్యాపార అవకాశాలను పొందే దిశగా పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు.

జపాన్‌తో కలిసి చంద్రయాన్-5 కోసం పనిచేస్తున్నాం

'చంద్రయాన్-3 విజయవంతం అయిన తర్వాత, జపాన్ స్వయంగా భారత్ సహకారం కోరింది. దీనితో ఇస్రో, జపాన్ అంతరిక్ష సంస్థ JAXA కలిసి చంద్రయాన్-5/LUPEX మిషన్ కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. ఇస్రో, JAXA కలిసి ఉపగ్రహాన్ని నిర్మిస్తున్నాం. అయితే ప్రయోగం మాత్రం జపాన్ చేస్తుంది. చంద్రయాన్-3 ల్యాండర్ ద్రవ్యరాశి 1,600 కేజీలు మాత్రమే. అయితే చంద్రయాన్-5 కోసం చేసేది 6,600 కేజీలు ఉంటుంది. ప్రస్తుతం దీని కోసమే మేము పనిచేస్తున్నాం. మరో రెండేళ్లలో మీరు గొప్ప వార్త వింటారు' అని ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు.

భారత్ రాకెట్లతో అమెరికా శాటిలైట్

ఇస్రో మరో 3 నెలల్లో మన భారతీయ రాకెట్లను ఉపయోగించి అమెరికాకు చెందిన 6,500 కేజీల కమ్యునికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనుందని నారాయణన్ తెలిపారు. శ్రీహరికోటలో దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్లో మూడో లాంచ్ ప్యాడ్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో ఛైర్మన్ తెలిపారు.


2027లో గగన్‌యాన్

'ఇక గగన్‌యాన్ మిషన్ విషయానికి వస్తే, 2027 మొదటి త్రైమాసికంలో భారత వ్యోమగా ములను అంతరిక్షంలోకి పంపించాలని ఇస్రో భావిస్తోంది. మరోవైపు స్పేస్ టెక్నాలజీ లేని 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను ఇస్రో భారత రాకెట్లను ఉపయోగించి భూ కక్ష్యలో ప్రవేశపెట్టింది. గత పదేళ్లలో ఇస్రో ప్రయోగించిన మొత్తం 518 ఉపగ్రహాలను ప్రయోగించింది' అని నారాయణన్ వెల్లడించారు. ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష శాఖ కార్యదర్శిగా ఉన్న వి.నారాయణన్ ప్రతిష్ఠాత్మక జీపీ బిర్లా స్మారక అవార్డును అందుకున్నారు.

## నేడు గోవా గవర్నర్ గా అశోక్ గజపతి రాజు ప్రమాణ స్వీకారం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతి రాజు ఈ నెల 26న ఉదయం 11.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం కుటుంబ సమేతంగా గోవా రాష్ట్రానికి అశోక్ గజపతి రాజు బయలు దేరి వెళ్ళారు. గోవా గవర్నర్ గా ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అశోక్ గజపతి రాజును నియమించిన సంగతి తెలిసిందే. గోవాకు బయలుదేరిన... అశోక్ గజపతి రాజు వెంట వంద మంది అభిమానులు పయనమయి బయలుదేరి వెళ్లారు. భారీ సెక్యూరిటీ నడుమ విశాఖ ఎయిర్ పోర్టు నుంచి అశోక్ గజపతి రాజు చేరుకున్నారు. <విశాఖ నుండి హైదరాబాద్ కు...హైదరాబాద్ నుండి గోవా కు అశోక్ గజపతి రాజు వెళ్లనున్నారు. విజయనగరం జిల్లా నుంచి మొట్ట మొదటి సారిగా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టనున్న అశోక్ గజపతిరాజును పలువురు అభినందించారు.



## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది

న్యూఢిల్లీ:ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని, భారత సైన్యం 365 రోజులూ, 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని త్రివిధ దళాధిపతి అనిల్ చౌహాన్ అన్నారు. యుద్ధ రీతులు మారుతున్న నేపథ్యంలో సమాచార, సాంకేతిక పరిజ్ఞానంపై సైనికులు అవగాహన పెంచుకో వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దిల్లీలో ఏరోస్పేస్‌పై జరిగిన సెమినార్‌లో పాల్గొన్న ఆయన. సైన్యం ఆయుధాలను నిత్యం అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. యుద్ధంలో రన్నరప్‌లు ఉండరని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూనే ఏ పరిస్థి తినైనా ఎదుర్కొనేందుకు సైనికులు సిద్ధంగా ఉండాలని అనిల్ చౌహాన్ సూచించారు. అందుకు ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణ అని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో భారత సైన్యం 365 రోజులూ, 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌పై భారత వాయుసేన వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. 50కంటే తక్కువ ఆయుధాలు వాడి శత్రువును చర్చలకు తీసుకురావచ్చని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని అన్నారు. దీనిపై మరింత అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "ఖర్చు- ప్రయోజనం గురించి ముఖ్యంగా వాయుసేన పైన చర్చించాం. ఇందుకు ఆపరేషన్ సిందూర్ కంటే గొప్ప ఉదాహరణ లేదు. 50 ఆయుధాల కంటే తక్కువగా వాడి శత్రువును చర్చలకు తీసుకురావ చ్చు. ఇది అధ్యయనం చేయాల్సిన విషయం అని నేను అనుకుంటున్నాను. దీనిని తరువాత ఖచ్చితంగా అధ్యయనం చేస్తారని భావిస్తున్నాను." అని నర్మదేశ్వర్ తివారీ అన్నారు. మానవ రహిత వ్యవస్థలకు వ్యతిరేకంగా మానవులతో కూడిన వ్యవస్థతోనే అధిక ప్రయోజనం ఉం టుం దని అభిప్రాయపడ్డారు. పహల్గాంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది పర్యటకులు మృతిచెందారు. దీంతో ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్, పాక్‌తో పాటు పీఓకేల్లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసి వాటిని నేలమట్టం చేసింది. అనంతరం భారత్, పాక్ మధ్య ఘర్షణలు చెలరేగాయి. చివరికి భారత్ దెబ్బకు పాక్ తోక ముడిచి, సంధికి వచ్చింది.

## 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

మొదటిపేజీ తరువాయి

లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఉభయ సభలు వాయిదా ..

మొదటిపేజీ తరువాయి

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం (జులై 28న) చర్చ జరపను న్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్నికైన కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను డిప్యూటీ చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రా ష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీసులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

## రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్

మొదటిపేజీ తరువాయి

లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్‌ను రోటేషన్ పద్ధతిలో రిటర్నింగ్ అధికారిగా నియమిస్తారు. లోక్‌సభ/రాజ్యసభ సెక్రటేరియట్‌లోని మరో ఇద్దరు సీనియర్ అధికారులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమిస్తారు. ఉపరాష్ట్రపతిని లోక్‌సభ మరియు రాజ్యసభలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు తమ ఇష్టానుసారం ఓటు వేయవచ్చు. ఏ పార్టీ విప్‌కు కట్టుబడి ఉండరు.అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం తక్షణమే అమల్లోకి వచ్చేలా భారత ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

## ఎఛీవర్స్ డే లో ఉద్యోగ పత్రాలు అందుకున్న విద్యార్థులు






ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రికార్డు స్థాయిలో 1507 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో పాటు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలలో సహితం ఉన్నత విద్యాభ్యాసానికి ప్రవేశాలు సాధించడంతో ఎఛీవర్స్ డే పేరిట శుక్రవారంవిజేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 300కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించారు. ప్రముఖ ఐటి సంస్థ ఎటి అండ్ ఎన్‌టి మానవ వనరుల విభాగం డైరక్టర్ ప్రగతికుమార్ అచంటా ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ గీతం సాధిస్తున్న విజయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్న ఉన్నత విద్యాలయంగా గీతం ప్రగతి స్ఫూర్తిదాయకమన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా విద్యార్థులను అభినందంచారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని ఆయన పేర్కొన్నారు. గీతం విద్యార్థులలో స్టార్టప్‌ల ఏర్పాటు దిశగా ప్రోత్సహించడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కె.వి.ఉమాదేవి మాట్లాడుతూ గీతం విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్ ఇంజనీర్, అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ప్రోడక్ట్ డవలప్‌మెంట్ ఇంజనీర్, సైంటిస్ట్ వంటి ఉద్యోగాలతో పాటు బిజినెస్ డవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, టాక్స్ అసోసియేట్, మేనేజ్‌మెంట్ ట్రైనీ వంటి ఉద్యోగాలు లభించాయని సైన్స్ మరియు ఫార్మశీ విద్యార్థులు ప్రముఖ సంస్థలలో రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ విభాగాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. విశాఖ కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజల, గీతం వివిధ విభాగాల డీన్‌లు, విభాగ అధిపతులు, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# కనకమహాలక్ష్మీ దేవస్థానంలో ప్రారంభమయిన శ్రావణలక్ష్మీపూజలు



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

కనక మహా లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు శ్రావణలక్ష్మీ పూజలు నేడు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ లక్ష్మీ పూజలను వంశీ కృష్ణ శ్రీనివాస్, ఏం.ఎల్.ఏ., చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ నిర్వహించి తదుపరి శ్రీ అమ్మవారికి విశేషపూజ నిర్వహించారు. వేదమంత్రముల మధ్య నాదస్వర సుస్వరాలు మధ్య ఉ.గం..8.00 ని..లకు శ్రావణలక్ష్మీ పూజలు ప్రారంబించారు ఈ పూజలో 50మంది ఉభయదాతలు స్వయంగా పాల్గోన్నారు మరియు పోస్టలు ద్వారా 12 మంది భక్తుల పేరున పూజ నిర్వహించి వార్కి ప్రసాదములు పంపుట జరిగినది.శ్రావణ మాసం నెలరోజులు (అనగా 25-07-2025 నుండి తేది. 23-08-2025) జరిగే ఈ శ్రావణలక్ష్మీ పూజకు అవసరమగు పూజా సామగ్రి అంతయు దేవస్థానం వారే సమకూర్చేదరు ఈ ప్రత్యేక పూజా రుసుము రూ.400/-లు పూజ అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా, జాకెట్టు ముక్క రాగి స్టాండు యంత్రం మరియు ప్రసాదంగా 14 పులిహొర, 1/4 చక్కెరపొంగలి ఇవ్వబడును. కావున భక్తులు పవిత్ర శ్రావణమాసంలో అమ్మవారిని పూజించి, దర్శించ తరించవలసినదిగా కోరడమైనది

# భద్రయ్యపేట కిడ్నీ బాధితులను ఆదుకుంటాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




గ్రామంలో ఆర్వో ప్లాంట్ పెట్టడానికి ముందుకు వచ్చిన కంచర్ల రాంప్రసాద్‌రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామంలోని కిడ్నీ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గురువారం ఎంపీపీ స్కూల్ వద్ద కిడ్నీ బాధితులతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారు ఎప్పటి నుంచి అనారోగ్యం బారిన పడ్డారు, ఆహారపు అలవాట్లు, తాగు నీటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం రాజమండ్రి ల్యాబ్ కు పంపామని గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భద్రయ్యపేట ప్రజలు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న నేపథ్యంలో వారికి రక్షిత మంచినీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్నేహితుడు కంచర్ల రాంప్రసాద్ ముందుకు వచ్చారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది స్థానికంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వైద్య సాయం అందించారు. ప్రజలకు నడుం నొప్పి.. కాళ్ల నొప్పులు.. నీరసం వంటి లక్షణాలు ఉంటే రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు సమాచారమివ్వాలని ఎమ్మెల్యే గంటా సూచించారు. స్థానిక నాయకులు కె.దామోదరరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కె.లక్ష్మీ, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ముత్యాల చీర అలంకరణలో కన్యకాపరమేశ్వరి

## 250 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు





ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

విశాఖపట్నం వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా మొదటి శుక్రవారం నాడు అమ్మవారు ముత్యాలచీర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ కు తెల్లవారుజామున 5 గంటలకు శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం, పసుపు, కుంకుమ, వివిధ రకాల పండ్ల రసాలతో సహ 108 ద్రవ్యములతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి ముత్యాలచీర అలంకరణ మరియు 108 బంగారు పుష్పాలతో నివేదన గావించి భక్తులకు దర్శనం కల్పించినట్లు దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక లలితాసహస్రనామ పారాయణం చేసిన పిదప దేవస్థాన ఆస్థాన పురోహితులు,ఆర్. బి. బి. కుమారశర్మ నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలచే సామూహిక కుంకుమపూజలు నిర్వహించినట్లు శ్రావణమాస ఉత్సవ కార్యనిర్వాహక సభ్యులు కడిమిశెట్టి దంతేశ్వరి, పాలూరి స్వర్ణలత, పూసర్ల అనిత, దేవాలయ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు బాదం నాగ వెంకట కమల శ్రీ మరియు సహాయకార్యదర్శి శ్రీమతి కట్టమూరి ప్రసన్నతెలిపారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు, సామూహిక పూజలు చేసిన మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు దేవస్థాన సంఘ కోశాధికారి శ్రీ దోమ వెంకట బాలాజీ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ప్రసాద వితరణ జేశారు.

# అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- ఆగస్టు 7 నుంచి ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ:

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని.. సమష్టి కృషితో అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఉల్లాస్-అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి అక్షరాస్యత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. వయోజనులైన నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాలన్నారు. 2024-25లో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం కింద ఎంపిక చేసిన 16 గ్రామీణ మండలాల్లో నిరక్షరాస్యులయిన స్వయం సహాయక సంఘ మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ ఏడాది అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ద్వారా ఈ నెల 31వ తేదీ నాటికి మండలాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించి, మ్యాచింగ్ - బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటీర్ టీచర్‌ను మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28 వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, తర్వాత మండలస్థాయిలో



వాలంటీర్ టీచర్లు, రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఆగస్టు 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి జి.ప్రసాదరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణల్లో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషి

- రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు
- వివిధ సమస్యలకు అందరికీ అందుబాటులో ఉండే పరిష్కారాలు
- జిల్లాకు ఆర్‌టీఐహెచ్ స్పోక్‌ను కేటాయించినందుకు సీఎంగారికి కృతజ్ఞతలు
- విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకూ చొరవ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్), స్పోక్స్ ద్వారా స్టార్టప్‌లకు కొత్త ఊపు రానుందని.. ఈ స్పోక్‌ను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాను ఆవిష్కరణల్లో నెం.1గా నిలిపేందుకు కృషిచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం వివిధ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని.. దీనికి అనుసంధానంగా రాష్ట్రంలో అయిదు ప్రాంతాల్లో స్పోక్స్‌లను కేటాయించడం జరిగిందని. ఎన్‌టీఆర్ జిల్లాకు కూడా ఒక స్పోక్‌ను కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఎనికేపాడులో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ స్పోక్‌ను త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని.. ఈ నేపథ్యంలో సన్నద్ధతలో భాగంగా ట్రయల్‌రన్‌గా కలెక్టరేట్ ప్రాంగణంలో దాదాపు 62 స్టార్టప్‌లు తమ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, లిక్విడ్-సాలిడ్ వేస్ట్ రీసైకిలింగ్, డ్రోన్స్ యూజ్ కేసులు, అగ్రీ టెక్, ఎన్విరాన్ డిజిటల్ వంటి సొల్యూషన్స్‌ను ప్రదర్శించినట్లు వివరించారు.



సమాజంలో నిత్య జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలకు అందరికీ అందుబాటులో ఉండేలా కళాశాల విద్యార్థులు, యువత కొత్త ఆలోచనలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారని, వీరికి అన్ని విధాలా ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్స్‌ల ద్వారా మద్దతు లభిస్తుందన్నారు. చాలా తక్కువ ఖర్చులో అందరికీ అందుబాటులో ఉండే టెక్ సొల్యూషన్స్‌ను ప్రోత్సహించి.. వివిధ పథకాలను సద్వినియోగం చేసుకునేలా, బ్యాకింగ్ మద్దతుకు సహాయసహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్ ద్వారా వివిధ శాఖల పరిధిలో అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు మార్గాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సరికొత్త ఆవిష్కరణలు దిశగా నడిపించేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ దోహదం చేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వివిధ స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు వేంపల్లి లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈ నెల 27న తిరుమల తొలిగడప కడప నుండి తన పర్యటనను ప్రారంభించడం శుభప్రదమని తెలిపారు. ఒక చేత్తో పార్టీ జెండాను మరో చేత్తో కూటమి అజెండాను పట్టుకొని రాష్ట్ర ప్రజలకు కూటమి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తారని అన్నారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ బీజేపీ నీ బలోపేతం చేసేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాల్లో ఉండే అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున జాతీయవాదులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా



అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సునీల్ కుమార్, చరణ్, శ్రీనివాసులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణానికి చేనేత కళాకారుడు ప్రముఖ డిజైన్ కళాకారుడు జుజారు నాగరాజు జాతీయ అవార్డు ప్రకటించిన సందర్భంగా పట్టణంలో నాగరాజు వారి స్వగృహంలో రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు వారు ఘనంగా సత్కరించారు. అనంతరం రజిని ట్రస్ట్ రక్త బంధం ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్, కౌన్సిలర్ కేత లోకేష్,చిప్పల చంద్రశేఖర్, ఉదయ్ కుమార్, మాట్లాడుతూ, జూజురు నాగరాజుకు జాతీయ అవార్డు పొందడం దేశానికి రాష్ట్రానికి జిల్లాకు ధర్మవరం కృషి ప్రతిష్టలు తేవడం ఎంతో శుభ సూచికమని తెలిపారు. మున్నందు మరిన్ని అవార్డులు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గతంలో కూడా మన రక్తం లో ఎన్నోసార్లు రక్తదానం చేయడం కూడా జరగడం చాలా అదృష్టంగా భావిస్తున్నాము అని తెలిపారు. ముఖ్యంగా ధర్మవరం చేనేత రంగానికి ఇలాంటి కళాకారులు చాలా అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,సమాజ సేవకులు కేతా లోకేష్,చిప్పల చంద్రశేఖర్,ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగానికి చేసిన సేవలు అనన్యమైనవి వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

వ్యవసాయ రంగంలో రైతులకు చేసిన సేవలు బదిలీ అయిన సమయంలో తీపి గుర్తులుగా మారుతాయని వ్యవసాయ సంచాలకులు లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్జీవో హెూమ్ లో హిందూపురానికి బదిలీపై వెళ్లిన ఏడిఏ కృష్ణయ్యను, ధర్మవరం డివిజన్ నుండి బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారులు కృష్ణకుమారి రమాదేవి ఉదయ్ కుమార్ లను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. కృష్ణయ్య వ్యవసాయ రంగానికి చేసిన సేవలను వారు కొనియాడారు.వారి సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ధర్మవరం వ్యవసాయ డివిజన్ ఎరువు పురుగుల మందుల డీలర్లు తమ వందనాలలో పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారులతో తమ అనుబంధాన్ని పంచుకొని కొత్త ప్రదేశంలో మంచి జరగాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, కృష్ణయ్య సారు వ్యవసాయ రంగంలో ఎనలేని కృషి చేసి రైతుల వద్ద మంచి గుర్తింపు పొందడం నిజంగా అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం



డివిజన్ వ్యవసాయ అధికారులు,ఏవోలు,విహెచ్ఎలు,వి ఎస్ ఏ లు,వి ఏ ఏ లు,ఎంపీఈవోలు, డివిజన్ కార్యాలయ సిబ్బంది,ఎరువు దుకాణ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడిగా దొమ్మేటి లక్ష్మీ జనార్ధన్

ప్రజాభూమి, బుట్టాయగూడెం



భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యునిగా ఎంపికైనట్లు దొమ్మేటి లక్ష్మీ జనార్ధన్ తెలిపారు. మండలంలోని కొమ్ముగూడెంకు చెందిన లక్ష్మీ జనార్ధన్ శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనను జిల్లా కార్యవర్గ సభ్యునిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ ప్రకటించినట్లు జనార్ధన్ తెలిపారు. గత దశాబ్ద కాలంగా పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, 2024 ఎన్నికలలో పోలవరం నియోజకవర్గం కూటమి అభ్యర్థి విజయానికి చేసిన కృషిని గుర్తించి, జిల్లా కమిటీలో స్థానం కల్పించినట్లు చెప్పారు. గతంలో బిజెపి బుట్టాయగూడెం మండల అధ్యక్షుడిగా, ఏలూరు కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ గా సేవలందించినట్లు జనార్ధన్ వివరించారు. తనకు లభించిన ఈ అవకాశంతో పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు లక్ష్మీ జనార్ధన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఎఫ్ జె సి సి చర్చి ఫాస్టర్ నిత్యావసరాలు వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల పరిధి వడ్డిగూడెం గ్రామానికి చెందిన కోట్ల రాముడు (40) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబం చాలా బీద కుటుంబం, విషయం తెలుసుకున్న బీసీ కాలనీ కి చెందిన ఎఫ్జెసిసి చర్చి పాస్టర్ ఉంగుటూరు ఏసు రత్నం 5000 రూపాయల విలువగల నిత్యవసరాలను బాధిత కుటుంబానికి జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. అదేవిధంగా జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి 1000 రూపాయల నగదును బాధిత కుటుంబానికి ఆయన చేతుల మీదగా వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, బొర్రా నరేష్ కుమార్, బీరపు ప్రకాశరావు, ముత్యాల చంద్రశేఖర్, బీసీ కాలనీ సంఘం సభ్యులు గడ్డం శ్రీను, ముయేటి మధు, ముయ్యేటి కృష్ణ, జి శాంతకుమారి, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకులంలో వివిధ అంశాల పై విద్యార్థులకు ఎస్ఐ అవగాహన

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రం రేఖపల్లి మినీ గురుకులం ఆశ్రమ పాఠశాలలోనీ విద్యార్థులకు స్తానిక ఎస్ఐ సంతోష్ కుమార్ శుక్రవారం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సఖి యాప్ ఇన్‌స్టాలేషన్, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, ఈవ్ టీచింగ్ తదితర అంశాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోక్సో చట్టం అనేది పిల్లలను లైంగిక వేధింపులు, లైంగిక నేరాలు మరియు లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి ఉద్దేశించిన చట్టం అని, ఈ చట్టం పిల్లల ఉత్తమ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటుంది, వారికి న్యాయం కల్పించడానికి రూపొందించబడిందనీ తెలిపారు. అలాగే బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 బాల్య వివాహం, భారతీయ చట్టం ప్రకారం, స్త్రీకి 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు లేదా పురుషుడు 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారికి వివాహం చేయరాదని, చాలా బాల్య వివాహాలు తక్కువ వయస్సు గల స్త్రీలను కలిగి ఉంటాయి, వీరిలో చాలా మంది పేద సామాజిక-ఆర్థిక పరిస్థితులు , అవగాహన లేమితో ఉంటాయని అన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ఈవ్ టీజింగ్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయనీ, బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఈ చట్టాలను ప్రతిఒక్కరు తెలుసుకొని ఉండాలని పేర్కొన్నారు.

## ముమ్మరంగా గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం






ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చింతూరు ఐటీడీఏ పీవో ఆదేశానుసారం, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సూచనల మేరకు, రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోనీ రేఖపల్లి, పెద్దమట్టపల్లి, చిన్నమట్టపల్లి, రామవరం, ములకనపల్లి పంచాయతీల్లోని సమస్యాత్మక గ్రామాల్లో ముమ్మరంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంనీ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ, చికెన్ గున్య వంటి వ్యాధులు సంభవిస్తున్న గ్రామ సచివాలయంలో ఉన్నటు వంటి గ్రామం లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఇంట్లో ఉన్నట్లు వంటి లార్వా కాంటెనర్స్, పనికిరాని వస్తువులును తొలిగిచటం, కులార్లు, ఫ్రిజులు, రుబ్బురోళ్లు, పూల కుండీలు వంటి వాటితో పాటు, ఏంటి లార్వా ఆపరేషన్ ఎక్కడే అయితే నీరు నిల్వ వున్న మురికి గుంటలు డ్రైనేజి లు అప్నార్ చిన్న చెరువు లాంటి వాటిలో తిమోఫస్ అనే మందుతో ఏంటి లార్వా ఆపరేషన్ చేయటం జరిగిందనీ తెలిపారు. ఈకార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హచ్ వి సీత, ఎం టి ఎస్ రాజేష్, హెచ్ ఏ లు శ్రీనివాస్, సతీష్ రత్తయ్య, సత్యనారాయణ, ఏ ఎన్ ఎం లు మహేశ్వరీ, శశి కల, ఆశలు కన్నమ్మ సుబ్బలక్ష్మి, బూబామ్మ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకరించాలి

ప్రజాభూమి, పులివెందుల



తొండూరు మండలం కృష్ణం గారి పల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి మాటిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలపై వచ్చిన ప్రజల సమస్యలను సావిదానంగా విని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మరి కొంతమంది సమస్యలను ఆయన అధికారులతో శరవాణిలో మాట్లాడి సమస్యలను పరిష్కరింపజే శారు. అక్కడికి వచ్చిన ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

### ఎర్రబల్లి చెరువుకు అదనపు మోటార్లతో నీళ్లు వదలాలి ఎంపీని కోరిన మండల రైతులు

ఎర్రబల్లి చెరువుకు రెండు మోటార్లతో నీళ్లు పంపిం గ్ చేస్తున్నారని ఆ రెండు మోటర్ల నీళ్లు వదిలి దాదాపు ఐదు రోజుల పైన కూడా చెరువులో ఉన్న గుంతలు కూడా నిండలేదని పంపు హౌస్ వద్ద అదనంగా రెండు మోటర్లు బిగించి నీటిని చెరువు కువదలాలి అని ఎంపీని మండల రైతులు కోరారు. అదనంగా రెండు మోటార్లతో నీళ్లు వదిలితే కనీసం చెరువులోని గుంతలు నిండి బోర్లలో నీళ్లు పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం బోర్లలో నీళ్లు అడుగంటి పోయాయని మళ్లీ బోర్లు వేయా లంటే దాదాపు లక్షలు ఖర్చవుతుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరింప చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న రాష్ట్ర ప్రజలు సమస్యలతో సతమత మవుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ లేక కూటమి ప్రభుత్వం కృంగిపోతుందన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ,గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### ఉచిత మెడికల్ క్యాంప్, కుట్టుమిషన్ల పంపిణీ

ప్రజా భూమి , జీలుగుమిల్లి



సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాని కి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభంలో గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మమతా హాస్పిటల్ వైద్య బృందం వారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ద్వారా గ్రామస్థులకు ఉచిత వైద్య సేవలు తో పాటు రక్తపరీక్షలు చేసి మందులు అందించారు. మహిళల ఆత్మనిర్భరత దృష్ట్యా మిషన్ హెూప్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం విశేషమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఆ సంస్థ ప్రతినిధి జాషువా చేస్తున్న సేవలను ప్రశంసించారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం "పోలవరం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందించడమే మా లక్ష్యం. మమతా హాస్పిటల్, మిషన్ హెూప్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున మా సంపూర్ణ మద్దతు ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనకు రవికుమార్, జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, నేతలు చిర్రి శ్రీనివాస్, పూనెం ఆదిత్య, కూరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెండవ రోజుకు చేరిన గిరిజనుల నిరాహార దీక్షలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఇచ్చే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం గిరిజనులు సాగు చేస్తున్న భూములను కొనుగోలు చేయవద్దని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ సందర్శించి, గిరిజనులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సాగులో ఉన్న భూములను. ఎటువంటి భూ రికార్డు పరిశీలించుకుండా. గ్రామసభలు, నిర్వహించకుండా, దొడ్డి దారిలో రెవెన్యూ అధికారులు ఆర్ అండ్ ఆర్ కు కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దీన్ని తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. భూ కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. గిరిజనేతరులకు కొమ్ముకాస్తూ గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తున్న రెవెన్యూ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని అన్నారు. రెడ్డి గణపవరం గ్రామ పంచాయతీ బోర్డు సభ్యులు, గ్రామ ప్రజలు లేకుండా ముగ్గురు భూస్వాములతో గ్రామ సభ నిర్వహించి ఎల్ టి ఆర్ భూములను ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు కోసం పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకోవటానికి ప్రయత్నించిన రెవెన్యూ అధికారులను గ్రామ ప్రజలు అడ్డుకోవడంతో, పోలీస్ అధికారుల సహకారంతో అక్కడి నుంచి జారుకున్నారని తెలిపారు. అవే భూములను ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు చేయటానికి రెవెన్యూ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కమిటీ సభ్యుడు కారం ముత్యాలరావు. రెడ్డి గణపవరం గ్రామస్తులు పునుగులు సూర్యచంద్రం, బాబురావు, చీమల రాజు, తదితరులు హాజరయ్యారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టంపై వర్క్ షాప్ నిర్వహించాలి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేయడానికి కె.ఆర్. పురం, చింతూరు, సీతంపేట ఐటీడీఏ లలో కూడా వర్క్ షాపు నిర్వహించాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ముక్కయ్య మాట్లాడుతూ రంపచోడవరం, విజయనగరం, పాడేరు ఐటిడిఏ లలో వర్క్ షాప్ నిర్వహించినట్లుగానే మిగిలిన షెడ్యూల్ ప్రాంత ఐటీడీఏలలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టంపై వర్క్ షాప్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవి ఆధ్వర్యంలో పై ఐటిడిఏలలో వర్క్ షాప్ నిర్వహించినప్పుడు, ఆ ప్రాంత ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు చట్టం కూర్పు పై సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మిగిలిన ఐటిడిఏ లలో కూడా వర్క్ షాప్ నిర్వహించాలనీ ఆయన కోరారు. ప్రతి సంవత్సరం ఐటిడిఏ వద్ద ఆగస్టు 9న జరిగే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం రోజున ఆదివాసి హక్కులు, చట్టాలు అమలు, గత సంవత్సర కాలంగా జరిగిన అభివృద్ధి పై జిల్లా కలెక్టర్ నివేదిక ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలంలో ఎల్ టి ఆర్ కేసులు నమోదు, ఆదివాసీల భూ పంపిణీ, గిరిజన చట్టాల ఉల్లంఘనపై నమోదు చేసిన కేసులు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని కోరారు. పీసా చట్టం అనుసరించి జిల్లాలో ఎన్ని గ్రామసభలు ఏర్పాటు చేశారు, సదరు చట్టం ప్రకారం ఎంతమంది ఆదివాసులకు లైసెన్సులు మంజూరు చేశారో వివరించాలన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పోడు పట్టాల మంజూరు, షెడ్యూల్ ప్రాంతంలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఎంతమందికి చట్టప్రకారం న్యాయం జరిగింది మొదలగు విషయాలను అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం రోజున కలెక్టర్ తన నివేదికలో తెలియపరచాలని అన్నారు.

## మళ్ళీ పెరుగుతున్న గోదావరి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





అల్పపీడన ద్రోణీ ప్రభావముతో నాలుగురోజులుగా రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయి, రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతంగా పడుతున్న వర్షాల ప్రభావంతో గోదావరి శబరి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి శబరి నదుల పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మండలం వద్ద గోదావరి వరద ఉధృతి స్వల్పంగా పెరుగుతుంది. పెరిగిన వరద ఉధృతి మండలం వద్ద శుక్రవారం సాయంత్రానికి 10.76 మీటర్ల చేరుకొని ప్రవహిస్తుంది. అలాగే మండలానికి ఎగువున భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి స్వల్పంగా పెరుతుంది, భద్రాచలం ఏజెన్సీలోని చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టుకు కూడా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ఒక గేటు రెండు అడుగుల మేర, 6 గేట్లు పూర్తిగా ఎత్తి 24,905 క్యూసెక్కుల నీటిని దిగువనున్న గోదావరిలోకి అధికారులు విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రాని భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి 24 అడుగులకు చేరుకొని ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా పొంగి ప్రార్థిస్తున్నాయి, చెరువులు అన్ని వర్షపు నీటితో నిండుకోని





అలుగుల మీద నుంచి కిందకు ప్రవహిస్తున్నాయి. కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించటంతో పాటు, గోదావరి శబరి నదుల ఎగువ ప్రాంతాల్లో పడిన వర్షానికి గోదావరి వరద ఉధృతి క్రమేనా పెరగటం ప్రారంభించింది. పెరుగుతున్న వరద ఉధృతిని చూసి గోదావరి శబరి నదుల పరివాహంలో ఉన్న లోతట్టు గ్రామాల ప్రజలు ఎక్కడ వరదలు వస్తాయాఅని భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ప్రతిఏటా గోదావరి వరదలకు లోతట్టు గ్రామాల ప్రజలు నానా అవస్తలు పడాల్సి వస్తుంది. వరదలు సంభవించినప్పుడు సొంత ఇళ్లను వదిలి మూట ముల్లె సర్దుకొని, పిల్లాజల్లాతో ఎత్తైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో పరదాలతో గుడిసెలు వేసుకొని, విద్యుత్ సౌకర్యం లేక దోమకాటుతో నానా అవస్తలు పడాల్సి వస్తుంది, వరదల సమయంలో ఆబాధలు వర్ణనాతీతం. ఇదిలా ఉండగా వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ మండలాల్లో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటుచేసి, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను కూడా రప్పించి, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి లాంచీలు, నాటు పడవలను సిద్ధంగా ఉంచి, మొత్తం మీద వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలను తీసుకున్నారు.

## ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడితే.. మీ ఎమ్మెల్యే పదవి పోతుందా?

### ఎంఎస్ రాజు, బండారు శ్రావణికి వైసీపీ నాయకుల సూటి ప్రశ్న

ప్రజాభూమి, అనంతపురము



ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై మాట్లాడితే మీ ఎమ్మెల్యే పదవి పోతుందా? అని టీడీపీ ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణిలను వైసీపీ నాయకులు ప్రశ్నించారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఎస్సీ రిజర్వేషన్‌లో ఎంఎస్ రాజు, బండారు శ్రావణిలు ఎమ్మెల్యేలు అయ్యారన్నారు. ఎస్సీల తరఫున గెలిచిన వీళ్లు ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంఎస్ రాజు ఒకప్పుడు కుల సంఘాల్లో నాయకుడిగా ఎదిగి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు దళిత, గిరిజనులకు అన్యాయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేశారని, అనంతపురంలో గిరిజన విద్యార్థిని తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. ఈ ఘటనలపై స్పందించక పోగా దళిత, గిరిజనుల తరఫున తాము ఆందోళన చేస్తే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మేం తలచుకుంటే ఊర్లో తిరుగుతారా? అని సాటి ఎస్సీ, ఎస్టీలను బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. స్కూల్‌కు వెళ్లాల్సిన దళిత మైనర్ బాలిక బిడ్డకు జన్మనిచ్చిందని, ఆ పాప భవిష్యత్ ఏంటో కాస్తయినా ఆలోచించారా? అని అన్నారు. అధికార పార్టీలో ఉండి బాధితులకు న్యాయం చేసే పరిస్థితిలో ఉన్నారు కాబట్టే తాము ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. మన జాతి బిడ్డ, గిరిజన బిడ్డకు న్యాయం చేయలేరా? అని అన్నారు. ఎస్సీ, ఎస్టీలతో ఓట్లు వేయించుకుని గెలిచి అగ్రవర్ణాలకు దాసోహం అయ్యారని విమర్శించారు. దళిత, గిరిజనులకు న్యాయం చేయలేని మీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. ఘటనలు జరిగి నెలలు గడుస్తున్నా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ఇక శింగనమలలో శ్రావణి ఎమ్మెల్యేనా? లేక టూమన్ కమిటీలోని అగ్రవర్ణాలు ఎమ్మెల్యేలా? అని ప్రశ్నించారు. ఎస్సీ ఎమ్మెల్యే బండారు శ్రావణి చేసే అన్ని పనులకు వారు అడ్డుపడుతున్నారని, ఆమె బయట చెప్పలేక పోతున్నారన్నారు. ఆ దళిత ఎమ్మెల్యే తరఫున ఎంఎస్ రాజు ఎందుకు మాట్లాడలేకపోతున్నారని తెలిపారు. దళిత, గిరిజనుల తరఫున తాము మాట్లాడితే చర్యకు ప్రతి చర్య ఉంటుందని అంటున్నారని, దళిత జాతి చరిత్రలో ఎంఎస్ రాజు హీనుడిగా మిగిలిపోతాడని తెలిపారు. తక్షణం దళిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని, హత్యకు గురైన గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారుసమావేశంలో వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల శివయ్య, ఎస్సీ సెల్ మాజీ నగర అధ్యక్షుడు సాకే శంకర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షులు ఉదయ్, వినీత్, నగర కార్యదర్శి బెస్త వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ ఫేక్ చలానా ఘటనలో సత్యదేవుని సన్నిధిలో పనిచేస్తున్న అధికారుల చర్యలు

### ఇద్దరు ఉద్యోగులు సస్పెన్స్ మరో నలుగురికి చార్జి మెమోలు. ఒకరికి సోకాజ్ నోటీసులు జారీచేసిన అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



అన్నవరం శ్రీ సత్య నారాయణ స్వామి దేవాలయంలో ఉద్యోగులలో ఇద్దరు సస్పెన్షన్ గురి కాగా మరో నలుగురికి చార్జి మెమోలు,ఒకరికి షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈపీఎఫ్ ఫేక్ చలానా ఘటనలో సస్పెన్షన్ గురైన ఉద్యోగులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, గుమస్తా రామకృష్ణపర్యవేక్షణ అధికారి ఒకరుప్రస్తుతం సింహాచలం దేవస్థానం జీఎస్టీ ఘటన అంశంలో (, సి సెక్షన్)చార్జి మెమోలు అందుకున్న ఉద్యోగులు. పర్యవేక్షణ అధికారి ప్రస్తుతం ద్వారక తిరుమల దేవస్థానం లో గుమస్తా( సీనియర్ అసిస్టెంట్ )ప్రస్తుతంసెలవులో ఉన్నారు. రికార్డ్ అసిస్టెంట్ ( షోకాజ్ నోటీస్)శుక్రవారం సాయంత్రానికి చార్జిమెమో తీసుకోవడానికి ఇంకొక పర్యవేక్షణ అధికారి రెడీగా ఉందని సమాచారం గమనిక ఇంత భారీగా చేపట్టిన క్రమశిక్షణ చర్యలతో తోటి ఉద్యోగుల్లో గుబులు మొదలైంది.

## పతాంజలి ఫుడ్ లిమిటెడ్ వారు చే లచ్చయ్య దొరకు ఘన సత్కారం.

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మురారి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు మండల సీనియర్ నాయకులు మరియు పామాయిల్ సీనియర్ రైతు అయిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు లచ్చయ్య దొర ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లచ్చయ్య దొర మాట్లాడుతూ జిల్లాలో గండేపల్లి మండలం లో అధిక శాతం రైతులు పామాయిల్ పంట పండిస్తున్నారని రైతుకు కావలసిన అన్ని వస్తువులు, సౌకర్యాలు రైతుకు కల్పించాలన్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతం కావడంవల్ల కోతులు బెడద ఎక్కువగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని కోతులు బెడద నుంచి రైతులను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత గ్రామ టిడిపి నాయకులు ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఆప్లైడ్ రోబోటిక్స్ వర్క్ షాప్

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇనోవేటివ్ మేకర్స్ అండ్ ఇంజినీయర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదిత్య యూనివర్సిటీ సూరంపాలెంలో మూడు రోజుల పాటు ఆప్లైడ్ రోబోటిక్స్ బ్యాటిల్ బాట్ ఎడిషన్ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు బెంగళూరు నుండి ప్రో ఆరుబింద మహారాణా ప్రధాన వక్తగా హాజరై, రోబోటిక్స్ రంగంలో తన అనుభవంతో పాటు జాతీయ స్థాయిలో గెలిచిన అనేక పురస్కారాలతో విద్యార్థులకు 8 కిలోల బాట్ డిజైన్,కంట్రోల్ సిస్టమ్‌లు మరియు బ్యాటిల్ బాట్ పోటీల కోసం అవసరమైన సాంకేతిక విషయాలను వివరించారు.

## ఎస్సై శివనాగబాబు కు ఎస్ పి అభినందనలు



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న యువి శివనాగ బాబుకు శుక్రవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అభినందిస్తూ ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.మెగా జాతీయ లోక్ అదాలత్ ద్వారా కాకినాడ జిల్లా లో గండేపల్లి పోలీస్ స్టేషన్ లోని 116 కేసులలో కక్షిదారులు,ఫిర్యాదు దారులు,ఇరు వర్గాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారితో మాట్లాడి వారి యొక్క కేసులను లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా పరిష్కారానికి అత్యధిక స్థాయిలో కృషిచేసి, జిల్లా లో గండేపల్లి ప్రథమ స్థానంలో నిలవడంతో గండేపల్లి ఎస్సై యువి శివ నాగ బాబు ను కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ అభినందించారు.

## ఎస్సై రఘునాధరావుకు ఎస్పీ అభినందనలు

ప్రజా భూమి జగ్గంపేట



ఈనెల 5వ తేదీ శనివారం నిర్వహించిన మెగా జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీస్ స్టేషన్ లోని 116కేసులలోకక్షిదారులు,ఫిర్యాదుదారులు, ఇరు వర్గాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ వారితో మాట్లాడి వారి యొక్క కేసులను లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా పరిష్కారానికి అత్యధిక స్థాయిలో కృషిచేసి కాకినాడ జిల్లాలో జగ్గంపేట ప్రథమం నిలవడంతో జగ్గంపేట ఎస్సై! టి.రఘునాథరావును కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ అభినందించారు. శుక్రవారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్ఐ రఘునాథరావును అభినందిస్తూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## 28 నుంచి ఎంపీడీఓ లకు శిక్షణ

ప్రజా భూమి సామర్లకోట,



ఎంపీడీఓ లుగా పదోన్నతులు పొందిన వారికి సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో ఈనెల 28నుంచి నెలరోజుల పాటు ప్రాథమిక శిక్షణ ఇస్తున్నట్టు ప్రిన్సిపల్ కెఎన్వి ప్రసాదరావు ఓ ప్రకటనలోతెలిపారు. శుక్రవారం ఆయన తెలుపుతూ ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి తొలి బ్యాచ్ లో 46 మంది ఎంపీడీఓ లకు శిక్షణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. వీరి శిక్షణ పూర్తయ్యాక రెండోబ్యాచ్ నందు మిగిలిన 43 మంది ఎంపీడీఓ లకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. పంచాయతీ విస్తరణాధికారులు,పరిపాలన అధికారులుగా పనిచేసిన వీరంతా ఇటీవల ఎంపీడీఓ లుగా పదోన్నతులు పొందారని, ఈ శిక్షణవారికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకార్యక్రమాలు, గ్రామ పంచాయతీ, మండల పరిషత్ పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్రశిక్షణ తరగతులు రూపొందించామని తెలిపారు. దానికి గానూ సామర్లకోట ఈటీసీ నందు శిక్షణార్ధులకు వసతి, ఇతర ఏర్పాట్లు చేశామని ప్రిన్సిపల్ ప్రసాదరావు తెలిపారు.

## మురారిలో ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం.

### ముఖ్య అతిథులుగా జగ్గంపేటఎమ్మెల్యే జ్యోతుల.

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మురారి గ్రామం లో శ్రీ వెంకటేశ్వర కాకతీయ కళ్యాణ మండపం లో శుక్రవారం పామ్ ఆయిల్ తోటల విస్తరణ మహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ,పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ పంట దేశానికి అవసరమైనదే కాకుండా,రైతుకు స్థిర ఆదాయం ఇచ్చే పంటగా నిలుస్తోందన్నారు. మండలంలోని రైతులు పామ్ ఆయిల్ సాగులో అందరికంటే ముందు వరుసలో ఉంటారని, పామ్ ఆయిల్ ఇక్కడనుండే పంటలు వేయడం ప్రారంభించడం జరిగిందన్నారు. పతంజలి ప్లాంటేషన్ విభాగాధిపతి వి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ గండేపల్లి మండలంలో దాదాపుగా ప్రతి ఊరికి గెలలు సేకరణ కేంద్రం ఏర్పాటు చేసి,రైతులకు అతి దగ్గరగా కొనుగోలు కేంద్రాలు ఉండేటట్లు చర్యలు తీసుకొని ఉన్నామని, రైతులకు సేవ చేయటంలో



పతంజలి సంస్థ యాజమాన్యం ఎన్ని ఆర్థిక సవాళ్లను ఎదురైనా ముందుకు సాగుతొందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీఎమ్ఐపిడి జీవీ వి వరప్రసాద్,జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి విజయలక్ష్మి,ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్,కోర్పు లచ్చయ్య దొర,ఎస్వీఎస్ అప్పలరాజు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు,ఎంపీపీ చలగళ్ల దొరబాబు,వైస్ ఎంపీపీ కుంచే రాజా, ఉప సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్,సర్పంచులు కందుల చిట్టిబాబు, కుక్కల ఆనందబాబు,శీలా మంతుల వీరబాబు,అడబాల ఆంజనేయులు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు,గద్దె అబ్బన్న,ఎర్రంశెట్టి బాబ్జి,ఎంపీడీవో కర్రి చంద్రరావు,తహ సిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్, జగ్గంపేట ఉద్యాన అధికారిణి ఏ శ్రీవల్లి,గండేపల్లి మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్,ఎస్ వీర్రాజు,టీవీఎస్ మణింద్రా,వి నరేశ్ బి దుర్గాప్రసాద్, వనపర్తి బాలాజీ, కొల్లి ప్రసన్న,పతంజలి సంస్థ సిబ్బంది, ఉద్యానశాఖ,వ్యవసాయశాఖ సిబ్బంది,అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం ఎత్తిపోతల నుండి నీరు విడుదల :పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు






ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం రామవరం వద్దగల పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పేజ్ టు నుండి ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసేందుకు ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట, ప్రత్తిపాడు శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఎం శ్రీనివాసరావు హాజరయ్యారు. వారికి ఇరిగేషన్ అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి ఏలేరు రిజర్వాయర్ లోకి లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ లోకి నీటిని నింపేందుకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటుచేసిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండి నీటి ని విడుదల చేసామని ఈరోజు ఏలేరు రిజర్వాయర్ చూసుకుంటే పది టీఎంసీల నీరు మాత్రమే ఉందని దీనివల్ల రాబోయే రోజుల్లో ఆయకట్టు రైతులకు ఇబ్బంది కలుగుతుందని ఈరోజు మేమందరం కలిసి నీటిని విడుదల చేశామని ముఖ్యంగా ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఏర్పడిన తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం అన్నారు. ప్రాజెక్టులోకి వచ్చే నీరు 500 క్యూసెక్కులు రావాల్సి ఉండగా 2200 క్యూసెక్కులు వస్తుందని పది రోజులుగా 900 క్యూసెక్కుల నీరు బయటికి పంపుతున్నారని నాట్లు వేయడం మొదలుపెట్టారు. కాబట్టి 12 వందల క్యూసెక్కుల నీటిని వదలాలని దానివల్ల థాలాండ్ వరకు నీరు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఏలేరు ఆయకట్టులోని కాలవలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసుకుని రాబోయే రోజుల్లో రెండు పంటలకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని నీటి సామర్థ్యం పెంచేందుకు పురుషోత్తపట్నం నుండి ఆరు టీఎంసీలు నీటిని లిఫ్ట్ చేసేందుకు కూడా ఏర్పాటు చేస్తున్నామని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, అడబాల వెంకటేశ్వరరావు, వీరం రెడ్డి కాశి బాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, పాఠం శెట్టి రవి, నీలం శ్రీను, కుర్ల చినబాబు, . శ్రీనివాసులు .ప్రసాద రావు ఉమాదేవి నవీన్ సంతోష్ రజనీకాంత్ జగంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముద్రగడ ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటూ 1116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు...



ప్రజా భూమి కిర్లంపూడి

అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి,పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని ఆరోగ్యం కుదుటపడి ఇంటికి రావాలని మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ముద్రగడ కుటుంబీకుల ఇలవేల్పు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 1,116 కొబ్బరికాయలు ముద్రగడ అభిమానులు చేతుల మీదుగా కొట్టారు. ముందుగా ముద్రగడ సతీమణి పద్మావతి శ్రీ నూకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా పెంటకోట నాగబాబు మాట్లాడుతూ ముద్రగడ ఆరోగ్యం నిలకడగా ఉందని,ముద్రగడ అభిమానులు ఎవరూ అధైర్య



పడద్దని,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకుంటారని తెలిపారు. అలాగే కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో, శ్రీ వన దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో,చిల్లంగి చింతల తోటలో ఉన్న శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ముద్రగడ అభిమానులు ఆయన ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి, చిల్లంగి,జగపతినగరం గ్రామాల్లో ఉన్న ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు వీడ్కోలు సత్కారం చేసిన కిర్లంపూడి సర్పంచ్ గుడాల శ్రీలత

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం జగపతి నగరం పంచాయితీ పరిధిలో ఉన్న నాలుగు గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వర్తించి సాధారణ బదిలీలో భాగంగా వేరే ప్రాంతాలకు వెళుతున్న సచివాలయ ఉద్యోగులను,బదిలీ పై వచ్చిన నూతన ఉద్యోగులను కిర్లంపూడి సర్పంచ్ గుడాల శ్రీలత సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు,స్థానిక నాయకులు తూము కుమార్,కాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగపతినగరం పంచాయతీ పరిధిలో ఉన్న నాలుగు గ్రామ సచివాలయాల్లో ఉద్యోగస్తులు బదిలీపై వేరు వేరు ప్రాంతాలకు వెళుతున్న వారిని,నూతనంగా బదిలీపై వచ్చిన నూతన సచివాలయ ఉద్యోగులని సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తుల విధివిధానాల్లో అలసత్వం వహించడం వల్ల వారి ఉద్యోగ జీవితంలో ఉన్నత శిఖరాలను



అధిరోహించలేరని,ఉన్నతాధికారులు నిర్దేశించిన టార్గెట్లను విధిగా చేయడం ద్వారా ఉన్నతాధికారుల మన్ననలతో పాటు గ్రామ ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు. ఉద్యోగంలో అలసత్వం వహించకుండా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా కృషి చేయాలని,విధి నిర్వహణలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు ఆశీస్సులతో పాటు తమ అందరి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. హరికృష్ణ,పంచాయితీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు,డివిఆర్ సూరిబాబు మాస్టర్,నాయకులు ఆళ్ల నానాజీ,ఆళ్ల బాబులు,మద్దాల మణికంఠ స్వామి,మాదిరెడ్డి సూరిబాబు,కట్టు నానిబాబు,యడ్ల మురళీకృష్ణ,ఆడారి నానాజీ,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కుళాయిల్లో బురద నీరు

ప్రజా భూమి సామర్లకోట,

సామర్లకోట మున్సిపల్ కుళాయిల నుంచి వస్తున్న నీరు బురదమయంగా వుండడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నేతల హరిబాబు అన్నారు. బలుసులపేట పరిసర ప్రాంతాలకు మున్సిపల్ కుళాయిల నుంచి గత రెండు రోజులుగా బురద నీరు వస్తోందన్నారు. ఈ ప్రాంతాలలో దాదాపుగా ప్రజలంతా తాగునీటి కోసం మున్సిపల్ కుళాయిలపైనే ఆధారపడతారని అయితే కుళాయిల నుంచి బురద నీరు వస్తుండడంతో తాగడానికి ఇబ్బందిగా వుంటుందని,బురద నీరు త్రాగలేక చాలామంది సమీపంలోని ఆర్వో ప్లాంట్‌లో విక్రయించే తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్నారని,రోజుల తరబడి కుళాయిల నుంచి బురద నీరు వస్తున్నా మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించకపోవడం దారుణమని హరిబాబు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురద నీరు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## కేంద్ర బృంద సభ్యులు పర్యటన: ఎంపీడీవో సాయి మనోహర్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ - 2025 లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిధిలోని చిగ్గిచెర్ల గ్రామపంచాయతీని కేంద్ర బృంద సభ్యులు గ్రామములో పర్యటించారు. ఇందులో భాగంగాగ్రామములోని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రము,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, గ్రామసచివాలయం, చెత్త సంపద కేంద్రము, గ్రామములో ఉన్న గృహాలును మరుగుదొడ్లును, నీటి వసతి, పరిసరాలు పరిశుభ్రత ను, మురుగు నీటి వనరులును వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. తొలుత సచివాలయంలో రికార్డులను వారు పరిశీలించారు. ప్రజలకు చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యము లో భాగంగా మరుగుదొడ్లు, బాత్రూములు, హ్యాండ్ వాష్,డస్ట్ బిన్నుల వినియోగంపై వారి వారి అభిప్రాయాలను అడిగి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మీకు ఏ విధంగా ఉపయోగపడుతుంది,గత ఐదు సంవత్సరాలు తర్వాత ఈసారి ఎలా ఉంది పోలిక అని ప్రజలను అడిగి చెత్త నుండి సంపద తయారును పనితీరును అక్కడ ఉన్నటువంటి పలు రికార్డులను వారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వినియోగం చిగిచెర్ల గ్రామంలో 98 శాతము అమలు కావడం గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.తదుపరి ఘన పదార్థాల రవాణాకు ఏర్పాట్లు,ద్రవ వ్యర్థాల నిర్వహణ గూర్చి ,బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయుట లాంటి అంశాలపై పలు సూచనలను తెలియజేశారు. తదుపరి గ్రామపంచాయతీ ఆఫీసు పనితీరును అడిగి తెలుసుకుంటూ, పలు రికార్డులు కూడా వారు పరిశీలించారు. మొత్తం మీద చిగిచెర్ల గ్రామం నిర్వహణపై కేంద్ర బృందం సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కేంద్ర బృంద సభ్యులు కే రామాంజినేయులు , జిల్లా ఎస్. బి.ఎమ్.కొ ఆర్డినేటర్స్ అనంత,డి.సాయి నాథ్ బాబు, మండల అధికారులు,డి ప్యూటీ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ బాబయ్య , పంచాయతీ సెక్రెటరీ రెడ్డమ్మ , గ్రామ నాయకులు రాఘవ రెడ్డి ,పార్థ రెడ్డి,చంద్రాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమ కుంట పంచాయితీలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్ ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ రత్నమ్మ మాట్లాడుతూ, ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేయకుండా పంచాయితీ ఎంపిక చేసిన ప్రాంతంలో మాత్రమే చెత్త వేయాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి చెత్తలుగా వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందజేయాలన్నారు. పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య మెరుగుకు తీసుకుంటున్న చర్యలకు ప్రజలకు కూడా సహకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం ఉంటుందని, పంచాయతీలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం ఘనంగా జరిగింది. శ్రీసత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రేమ ప్రవాహిని రథోత్సవాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక పరిగి రోడ్డు లో ఉన్న కంచి కామాక్షి కళ్యాణమండపం వద్ద మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. చిన్నారులు కలశాలతో ముందు నడవగా అక్కడి నుండి ప్రారంభమైన రథోత్సవం పట్టణ పురవీధుల గుండా భజన గీతాలు ఆలాపిస్తూ సాయి సదన్ వరకు కొనసాగింది. ఇందులో భాగంగా భక్తులు సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరు శ్రీ సత్య సాయి బాబా వచనాలను పాటించాలన్నారు. ప్రజలను ప్రేమతో ఆదరించి హింసకు దూరంగా ఉండి క్షమాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. సత్య సాయి బాబా సూచించిన మార్గాలు సమాజ హితం కోసం ఎంతో పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు, సాయి సదన్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలి -క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎం.హెచ్. జబీవుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను వార ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఆసక్తి ఉన్న క్రీడలో అవగాహన పెంచుకొని నైపుణ్యత పెంపొందించుకోవాలన్నారు. చిన్ననాటి నుండి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడలలో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, అయితే ప్రతి క్రీడాకారుడికి క్రీడా స్ఫూర్తి ఎంతో అవసరమన్నారు. యువత క్రీడల వైపు దృష్టి సారించిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్టుకు నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫాజిల్, జబీ, హనీఫ్, సాదిక్, అన్సర్, తలహా, సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రేషన్ పంపిణీ.. ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

జిల్లాలో 65 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగవంతం చేసి సకాలంలో 100 శాతం పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పౌర సరఫరా , విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఇతర అంశాలపై ఆర్డీఓలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిఎస్డిటిలు, ఎంఈఓలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా ఎఫ్.పి షాపుల పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి సంబంధించి 30వ తేదీ లోపల పూర్తిస్థాయిలో రేషన్ సరుకులను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రేపటి లోగా వీలైనంతగా రేషన్ సరుకుల పంపిణీ చర్యలు పూర్తి కావాలని, ఇంటి వద్దకే రేషన్ పంపిణీలో వెనుకబడిన మండలాలు వెంటనే రేషన్ సరుకులను త్వరగా అందజేయాలన్నారు. సివిల్ సప్లయిస్ అంశాలకు సంబంధించి ఈ సర్వీసెస్ పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, విజిలెన్స్ సిఐ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ శంకర్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు విశ్రమించం: పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే వరకు విశ్రమించమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా పరిటాల శ్రీరామ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు మరో కొత్త ఆలోచన చేశారు.మీ సమస్య-మా బాధ్యత అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మవరం పట్టణంలోని శివానగర్,కేశవ నగర్ లో ఈ కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించారు. ముందుగా పరిటాల శ్రీరామ్ శివానగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు .ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. కేశవ నగర్ లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను ఓపిగ్గా విన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించాలని పరిటాల శ్రీరామ్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని,వాటి పరిష్కారానికి కచ్చితంగా తాము కృషి చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరించి వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నదే తమ లక్ష్యం అన్నారు.గతంలో గ్రీవెన్స్ లు ఉన్నప్పటికీ కూడా అధికారులపై పూర్తి బాధ్యత పెడుతున్నారన్నారు .ప్రతిరోజు అధికారులకు వచ్చే సమస్యల వలన అవి మరుగున పడే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రజల నుంచి ప్రతి ఫిర్యాదుకు స్థానికంగా ఉండే నాయకులు బాధ్యతలు తీసుకొని అవి పరిష్కారమయ్యేవరకు చూస్తారన్నారు. సచివాలయ స్థాయిలో పరిష్కారమయ్యేవి స్థానికంగానే చూస్తామ న్నారు. హౌస్ మ్యాపింగ్ విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇప్పుడు ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకే రేషన్ కార్డులో ఉన్నారన్న కారణంతో చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు.హౌస్ మ్యాపింగ్ అంశాన్ని రాష్ట్రస్థాయిలో అధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే గతంలో ఇంటి పట్టాలు ఇచ్చి తర్వాత వాటిని రద్దు చేసి,మరొకరికి ఇచ్చారన్నారు. వీటితో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా జరిగిందన్నారు.ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు వారు తెలిపారు. మరోవైపు అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కానీ,జగన్ మోహన్ రెడ్డికి కానీ లేదన్నారు.అసలు ఏడాదిలో అమరావతిలో ఎలాంటి అభివృద్ధి జరిగిందన్నది వారి ఎమ్మెల్యేలతో కలిసి ఒక టూర్ ఏర్పాటు చేసుకుంటే తెలుస్తుందన్నారు.ఏడాది కాలంలో అమరావతిలో ఎంతో అభివృద్ధి జరిగిందని అది వారు అక్కడికి వెళ్లి చూస్తేనే అర్థమవుతుందనిశ్రీరామ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్, జూనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

ప్రజాభూమి, అనంతపురము





జిల్లాలో విస్తృతంగా పరిశ్రమల స్థాపన జరగాలని తద్వారా ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 60వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఏ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాల గురించి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. గత నెల లో జరిగిన సమావేశం నుంచి ప్రస్తుతం ఏక గవాక్ష విధానంలో 224 మంది ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోగా, 25 దరఖాస్తులను ఆమోదించారు. మిగిలిన 16 దరఖాస్తులను కూడా సత్వరమే పరిశీలించి వాటిని కూడా ఆమోదించా లని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. సింగల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తులు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని జిల్లాలో 20 20- 20 23 మరియు 20 23- 27 పాలసీలో 13 యూనిట్లకు గాను రూ.230 లక్షల 54,540 సబ్సిడీ వం జూ రు కు న వ మా వే శం లో ఆ ఎ ా ద ం తెలిపారు. పీఎం ఈజీపి పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించిన వాటిని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి కలెక్టర్ కు అందజేయగా దీనిపై ఇన్చార్జి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబుద్వారా యువతకు టెక్నాలజీ ట్రాన్స్ఫర్ , స్కిల్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఏడి రాజశేఖర్ రెడ్డి, వాణిజ్య శాఖ కృష్ణారెడ్డి, ఆర్టీవో వీర్రాజు, ఏపీఐఐసీ మేనేజర్మల్లికార్జున, డిఎస్ డి ఓ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కుంభకోణం"లో త్వరలో పెద్ద తలకాయలు బయటకొస్తాయి

**సిట్ అన్ని ఆధారాలతోనే ముందుకెళ్తోంది : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**13వ డివిజన్ ఉమా నగర్ లో ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

ప్రజాభూమి, అనంతపురము



మద్యం కుంభకోణంలో త్వరలో పెద్ద తలకాయలు బయటికి వస్తాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 13వ డివిజన్ ఉమానగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి రేణుకా యల్లమ్మ గుడి వద్ద నుంచి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యేకు ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలు అందుకున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తొలి ఏడాదిలోనే దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ఇది చూసి ఓర్వలేకనే వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారన్నారు.గతంలో ఎవరూ చూడని, వినని విధంగా మద్యం కుంభకోణానికి పాల్పడ్డారన్నారు ఇందులో కేందిస్తాయి నాయకుల దగ్గర నుంచి అధికారులు, మిథున్ రెడ్డి లాంటి వారు కూడా ఉన్నారన్నారు. సిట్ అన్ని ఆధారాలతో అరెస్టులు చేస్తోందన్నారు. మిథున్ రెడ్డి అరెస్ట్ కూడా ఇందులో భాగమేనన్నారు. త్వరలో ఈ కేసులో పెద్ద తలకాయలు కూడా అరెస్టు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. మిథున్ రెడ్డి మొదటినుంచి ఒక దొర లాగా వ్యవహరిస్తుంటారని.. ఆయనకు జైల్లో కూడా దొర లాగానే ఉండాలని కోరుకుంటున్నారన్నారు. కానీ కోర్టు ఆదేశాల ప్రకారం జైల్లో సౌకర్యాలు కల్పిస్తారని స్పష్టం చేశారు. రెడ్ బుక్ అమలు చేసి ఉండి ఉంటే ఈరోజు పరిస్థితి వేరే లాగా ఉండేదన్నారు. మా పార్టీ వారికి మానవత్వం ఉందన్నారు. ఈ ఏడాది కాలంలోనే వైసీపీ నాయకులే చాలా మంది టిడిపి నాయకులను పొట్టన పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ టిడిపి నాయకులు నారాయణస్వామి, బండి కాశీ విశ్వనాథ్, నర్మదా, నాయుడమ్మ, రామకృష్ణ, సురేష్, నాగార్జున, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నాయకుడు రాయల్ మధు, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, రూపనగుడి రవి రాయల్, మణి రవి, వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే బాలకృష్ణ లక్ష్యం -నియోజకవర్గ పర్యటనలో నందమూరి వసుంధర దేవి



ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్నప్పటికీ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి పేర్కొన్నారు. శుక్రవారం వసుంధర దేవి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. తొలుత హిందూపురం రూరల్ మండలం గోళ్లాపురం పారిశ్రామిక వాడలో రూ. 3 కోట్లతో నిర్మాణం చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం లేపాక్షి మండల కేంద్రంలో ఉన్న నవోదయ పాఠశాలలో హెరిటేజ్ కంపెనీ సి.ఎస్.ఆర్ నిధుల నుంచి రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ గీజర్స్ ను ప్రారంభించారు. అనంతరం చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి నుండి తమ్మి నాయన పల్లి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ. కోటితో నిర్మాణం చేస్తున్న సిసి రహదారి నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. లేపాక్షి మండలం బిసలమానేపల్లి నుండి ఓబుళాపురం వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ 3 కోట్లతో నిర్మాణం చేసిన బీటి రహదారిని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా నందమూరి వసుంధర దేవి మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచన చేస్తుంటారన్నారు. ఆ దిశగానే అభివృద్ధికి అడుగులు వేస్తున్నారని, నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకురావడానికి ఢిల్లీ పెద్దలతో ఈనెల 31వ తేదీన అపాయిమెంట్ తీసుకోవడం జరిగిందన్నారు. ఢిల్లీ పెద్దలతో నియోజకవర్గ అభివృద్ధికి సిద్ధం చేసిన ప్రణాళికలను వివరించి ప్రత్యేక నిధులు తీసుకువస్తారన్నారు. అభివృద్ధి కోసం అహర్నిశలు బాలయ్య కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాలయ్య ముందుకు పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నూతన రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోయినా కనీసం రోడ్లలో ఉన్న గుంతలను సైతం మూయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారి మరమ్మత్తులను చేపట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విధులతో గ్రామీణ అంతర్గత రహదారులతో పాటు ఇతర రహదారుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. లేపాక్షి నవోదయ పాఠశాలలో జరిగిన కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి వసుంధర దేవి భోజనం చేశారు. అనంతరం మెరిట్ విద్యార్థికి ల్యాప్ టాప్ అందించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, పార్టీ రూరల్ అధ్యక్షులు రాము, మాజీ జెడ్పిటిసి ఆదినారాయణ, రామగిరి సూరి, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి రెడ్డిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పులివెం దుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు సమస్యలపై వైఎస్ షర్మిలారెడ్డి తో ఆయన చర్చించారు. ముఖ్యంగా పులివెందుల మెడికల్ కాలేజీ,వేంపల్లిలో ఆగిపో యిన రోడ్డు నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు.అలాగే నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవా ల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమం త్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎంపీ అవినాష్ రెడ్డికి శ్రావణమాస మహోత్సవ ఆహ్వాన పత్రిక ను అందించిన చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వగృహ నివాస ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని గండి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణ తేజ, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, ఆయనను కలిసి శ్రావణమాస ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణమా సాలు మొదలయ్యాయని మొదటి శనివారం తప్పకుండా గండి దేవస్థానానికి వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకోవాలని ఎంపీని వారు కోరారు. ఈ సందర్భంగాఆయన ఆంజనేయస్వామిని శ్రావణమాసాల సందర్భంగా దర్శించుకుంటానని వారికి తెలిపారు.

## ఎండి ఆర్ టి ఏజెంట్ గా గంధము భాస్కర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఎండి ఆర్ టి (మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్) ఏజెంట్ గా పోరుమామిళ్ళ మండలము మార్కాపురం గ్రామానికి చెందిన గంధం భాస్కర్ మొదటిసారి అర్హత సాధించారు. దీని పై హర్షం వ్యక్తం చేస్తు తిరుపతి వై స్రాయ్ హోటల్ లో జరిగిన సమావేశంలో గంధము భాస్కర్ ను ఎల్ఐసి సంస్థ కడప డివిజన్ సీనియర్ మేనేజర్ రవి కుమార్, మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావులు ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల ఏజెంట్లతో జరిగే ఎండి ఆర్ టి సమావేశానికి అర్హత సాధించిన సందర్భంగా భాస్కర్ ను సన్మానించి జ్ఞాపికను అంద చెశారు. ఈ సందర్భంగా పాలసీదారులకు, ఎల్ఐసి అధికారులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో చీని కాయల ధరలు పతనం

### ఆత్మహత్యలే శరణ్యమంటున్నా చీని రైతులు

### పలు సమస్యలపై ప్రజాదర్బార్లో ఎంపీ ని కలిసిన ప్రజలు

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చీని కాయల ధరలు పతనమయ్యాయని చేసిన అప్పులు కు వడ్డీలు పెరిగి ఆత్మహత్యలే శరణ్యం అంటున్న రైతన్నలు శుక్రవారం ఎంపీ వైఎస్ అవి నాష్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయనను కలిసి వారి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో టన్ను చీనీ కాయలు 20 వేలకు మించి పలకలేదని, గత ప్రభుత్వంలో టన్ను చీనీ కాయలు 50,000,60000 ఉండేవని ఇప్పుడు ఎందుకు రేటు పతనమవుతుందో అర్థం కాలేదు పరిస్థితిలో ఉన్నామని రైతన్నలు వాపోయారు. ఇక్కడ ఉన్నచీనికాయల దళారులు వేరే ఊరి నుండి వచ్చే దళారులను రానివ్వకుండా అడ్డుపడి వీరు ఆడిందే ఆట పాడిందే పాటలా సాగుతుంద న్నారు. ఇతర వ్యాపారస్తులు వస్తే కొద్దిగా రేటు పలికే అవకాశం కూడా ఉందని వారిని ఎందుకురా నివ్వలేదని వారు అన్నారు. ఇందుకు స్పందిస్తూ ఎంపీ అవినాష్ రెడ్డి మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి,అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ 58వ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప 58వ జన్మదిన వేడుకలను శుక్రవారం వైకాపా నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ రసూల్, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్, రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ నూరుల్లా,రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్రా రెడ్డి, లుగెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేకును కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం ఆయనను దుశాల్వ తో, గజమాలతో సత్కరించారు.అంతకుముందుగా వైయస్ మదనమోహన్ రెడ్డి నివాస కార్యాలయం లో చిన్నప్ప జన్మదిన వేడుకల కేకును ఆయనతో కలిసి వైయస్ మదనమోహన్ రెడ్డి కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాల తో, సుఖ సంతోషంగా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు.భవిష్యత్తు లో ఇంకా మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న ట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## గురప్పస్వామి హుండీ లెక్కింపు

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల మండలంలోని గురప్పస్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ ఈఓ పి వి.నరసయ్య,ఇన్ స్పెక్టర్ జనార్దన్ పర్యవే క్షణలో హుండీ లెక్కింపు జరిగింది. ఇందులో నగదు 6,16,387 రూపాయలు,బంగారు 180 గ్రాములు, వెండి 14 కేజీలు వచ్చింది.ఈసారి బాగానే గురప్పస్వామి ఆలయానికి ఆదాయం సమకూరినట్లు ఈఓ పివి.నరసయ్య తెలిపారు. ఈకార్య క్రమంలో స్థానిక గ్రామస్థులు మల్లికార్జునరెడ్డి,సుబ్బారాయుడు, సురేష్ రెడ్డి,ఎ కొండయ్య,ఆలయ అర్చకు లు,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## కడప పార్లమెంటు సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన రెడ్యం సోదరులు

### వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నా శాయశక్తులా కృషి చేస్తా:రెడ్యం

ప్రజాభూమి,పులివెందుల



రెడ్యం వెంకటసుబ్బారెడ్డి వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపికలో తన సంపూర్ణ మద్దతు తెలిపి సహకరించిన కడప పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డిని పులివెందులలోని వారి స్వగృహంలో శు క్రవారం వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి,తన సోదరుడువైయస్సా ర్ సిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానిం చి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్. అవినాష్ రెడ్డి తనను తన కుటుంబ సభ్యునిగా భావించి, గౌరవిస్తున్నారని రెడ్య%శీ% ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనను పదవిలో నియమించిన వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నా శక్తికి మించి కష్టపడతానని, ఇలాంటి గొప్ప నేత ముఖ్యమంత్రి కావాల్సి ఆవశ్య కత ఎంతో ఉందని రెడ్యం కొని యాడారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి, పులివెందల ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ సంద్యాల హేమాద్రి రెడ్డి, దువ్వూరు మండల వైయస్సార్ సిపీ అధ్యక్షుడు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైయస్సార్ సిపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపీ నేతలు బిదనంచర్ల బ్రహ్మానంద రెడ్డి, తుపాకుల గంగిరెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, గుజ్జల రామాంజనేయులు రెడ్డి, తుపాకుల గంగాధర్ రెడ్డి, తుపాకుల నాగేశ్వర్ రెడ్డి పెద్ద ఎత్తున వైయస్సార్ సిపీ శ్రేణులు పాల్గొన్నారు.

## రైతులు,వ్యాపారస్తుల విషయంలో రాజకీయాలు వద్దు

### రాజకీయాల కోసం వైసిపి దిగజారుడు ఆరోపణలు మానుకోవాలి

### టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల టౌన్



రైతులు,వ్యాపారస్తులవిషయం లో వైకాపా నాయ కులు,మాజీ చైర్మన్ చిన్నప్ప రాజకీయాలు చేయవ ద్దు అని,రాజకీయాల కోసం వైసిపి దిగజారుడు ఆరోపణలు మానుకుంటే మంచిదని,పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్ర వారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపులివెందుల మార్కెట్ యార్డ్ లో దళారులు ఉన్నారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఆరోపించారు అన్నారు.2019-24 మద్య చీని ధరలు పతనమైతే మీరు ఏం చేశారు అని ఆయన ప్రశ్నించారు.గతంలో పులివెందుల లో అరటి ధరలు ఎందుకు పడిపోయాయో అందరికీ తెలుసు అన్నారు.కూటమి ప్రభుత్వం లో అరటి ధర 32 వేల వరకు పలికిందన్నారు.ఇప్పటికి 22 వేలతో కొనసాగుతుంది అన్నారు.గతంలో ఎందుకు అరటి ధరలు పతనం అయ్యాయి అని ఆయన ప్రశ్నించారు.ఇప్పుడు ఎందుకు మంచి రేటు పలుకు తోంది వైకాపా నాయకులు చెప్పాలన్నారు. కమిషన్ల కోసం ప్రకృతి పడింది ఎవరయిందని పులివెందుల లో అందరికీ తెలుసు అన్నారు.వాతావరణ పరిస్థి తుల వల్ల ఇప్పుడు చీని ధరలు తగ్గాయి అన్నారు. రైతుల విషయం లో రాజకీయాలు వద్దు,రైతుల అభివృద్ధి కోసం ఎవరు సలహాలు చెప్పినా వాటిని ఆచరిస్తామన్నారు.రాజకీయాల కోసం వైసిపి దిగజారుడు ఆరోపణలు చేయడం మానుకోవా లన్నారు.వైసిపి నేతల వల్లే కోల్డ్ స్టోరేజ్ కు టెండర్లు ముందుకు రావడం లేదు,రెండు రోజుల క్రితం మున్సిపల్ చైర్మన్ చేసిన వినతులను ఆహ్వానిస్తాం అన్నారు.పులివెందుల మున్సిపాలిటీలో అధికా రులు లేరని చెప్పడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారుల కొరత పై ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తాం, మీకు చేతనైతే పులివెందుల అభివృద్ధి సహకరిం చండి లేదా మేము చేయబోతున్న అభివృద్ధిని చూసి నేర్చుకోండి అని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం మీద నాయకుల మీద బురద చల్లడం మానుకోవాలి అన్నారు.

## పులివెందుల చినిమార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్

**ఈ మార్కెట్ యార్డ్ నందు ఈ- నామ్ ఎందుకు అమలు చేయడం లేదు?**

**గ్రేడింగ్ ఎందుకు చేయడం లేదు?**

**వ్యవస్థ మొత్తం రైతుల కోసమే పని చేస్తున్నది.**

**ఏజెంట్లను హెచ్చరించిన జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి, పులివెందుల



రైతులు తాము పండించిన ఉత్పత్తులను మరింత మెరుగైన ధరలకు విక్రయించేందుకు ఈ - నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) వ్యవస్థలో అవకాశం ఉంటుందని ఈ దిశగా పులి వెందుల మార్కెట్ యార్డ్ లో ఈ నెలలోనే ఈ-నామ్ వ్యవస్థను తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పులివెం దుల చీని మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసి చీనీ రైతులతో ఈ పంటకు అందుతున్న ధరలు, మార్కెట్ లో ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులతో చర్చించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించే చీని పంట సంవత్సరంలో రెండు దపాలు మాత్రమే చేతికి అందుతుందని అలాంటి పంటకు సరైన ధర అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పులివెందుల మార్కెట్ యార్డ్ నందు ఇప్పటివరకు గ్రేడింగ్ చేయ కపోవడం, ఇతర జిల్లాలలో, ఇతర రాష్ట్రాలలో చీనిపంట ధరలను ప్రదర్శించక పోవడం, కంప్యూట రైజ్ చేయక పోవడం, సంబంధిత అంశాలకు సంబంధించి మార్కెట్ అధికారులపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.హమాలీలకు ఎంత ఖర్చ వుతుంది? రైతులకు నగదు ను ఆన్లైన్ ద్వారా, క్యాష్ రూపంలో అందిస్తున్నారా? పారదర్శకత రాకపోతే బయట నుండి ట్రేడర్లు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి అన్నారు. కమిషన్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి పని చేయాలే కానీ సొంత వ్యాపారం అనుకొని చేస్తే సహించేది లేదు అన్నారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించి సెక్రటరీ ఏం పని చేస్తున్నాడు? పనిచేయకపోతే జీతం కట్ చేస్తాం అని హెచ్చరించారు. ఎవరి పని వారు బాధ్యతగా నిర్వర్తించాలి అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మార్కెటింగ్ అధికారులతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు.పులివెందుల మార్కెట్ యార్డ్ అతి పెద్ద మార్కెట్ యార్డ్ అని ఈ నెల నుండి ఈ మార్కెట్ నందు ఈ - నామ్ వ్యవస్థను తీసుకొని వచ్చి ఆన్లైన్ ద్వారా వ్యాపారం జరిగేలా , ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలలో చీనీ పంట ధరలను డిజిటల్ సైన్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వంద శాతం గ్రేడింగ్ చేయడం ద్వారా నాణ్యమైన పంటకు మెరుగైన ధర అందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన న్నారు .పారదర్శకతతో వ్యాపారం చేయడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ట్రేడర్లు వచ్చి కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతారన్నారు. ఈ దిశగా మార్కెటింగ్ శాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవి చంద్రబాబు, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, మార్కెటింగ్ శాఖ డిడి లావణ్య,ఏడి ఆజాద్ సంబంధితశాఖల అధి కారులు, రైతులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలలో నీటి సామర్థ్యాన్ని పెంచి ప్రతి చెరువు నింపాలి: అధికారులతో కెనాల్ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



పీబీసీ హెడ్ రెగ్యులేటర్ వద్ద పీబీసీ కుడి కాలవ ఎడమ కాలువలను జలవనరుల శాఖ అధికారు లతో కలసి తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడు తూ పిబిసి కుడి కాలువ, ఎడమ కాలువల కు నీటి సామర్థ్యం పెంచి నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను,చెక్ డ్యామ్ లను నీటితో నింపాలని జలవనరుల శాఖ అధికారులనుఆదేశించారు. ప్రతి ఎకరాకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఎవరు రైతులు అసంతృప్తి చెందవద్దని చెరువులను, కుంటలను కృష్ణా జలాల తో నింపుతా మన్నారు. ఈ కార్యక్రమంలో అధికారు లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కదిరి ఘాట్ రత్నాచల ఆంజనేయస్వామి గుడిలో నేటి నుంచి శ్రావణమాస ఉత్సవాలు

ప్రజాభూమి, పులివెందుల టౌన్



పులివెందుల తాలూకా పరిధిలోని వేముల మండలం కణం కింద కొట్టాల గ్రామ సమీపంలోని కదిరి ఘాట్ నందు వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం నుంచి శ్రావణమాస ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక తెలి పింది. గతంలో దీప దూప నైవేద్యాలతో విరాజిల్లిన రత్నాచల ఆంజనేయ స్వామి దేవస్థానం గత కొద్ది సంవత్సరాలుగా నిరాదరణ గురి కావడంతో దానికి తిరిగి పూర్వ వైభవం తేవడానికి హిందూ ఐక్యవేదిక రంగనాథ చారిటబుల్ ట్రస్ట్ వారు ముందుకు రావడం జరిగింది అన్నారు. హిందూ ఐక్యవేదిక నాయకులు కొప్పల శ్రీనివాస్ రెడ్డి చదలవాడ శ్రీనివాసులు రంగనాథ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లం రంగనాయకులు కణంపల్లి సర్పంచ్ పాలెం రంగనాథ్ మాట్లాడుతూ శనివారం నుంచి ఐదు శనివారాలు అన్నదాన కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అంతేకాక ప్రతి మంగళ, శని వారాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు ఆకు పూజలు చేయనున్నట్లు వెల్లడించారు. భక్తు లు ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యల హాజరు కావా లని వారూ విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామ్ నగర్ ఏరియాలో పర్యటించిన సర్పంచ్

ప్రజాభూమి, వేంపల్లె



సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తానని వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు. వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏరియాలో ఆయన పర్యటించారు. ఏరియాకు సంబంధించిన సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. యానాది కాలనీలో పారిశుద్ధ్య సమస్య , బోరు నందు నీరు తక్కువ రావడంతో నీటి సమస్య తీవ్రంగా ఉందని యానాది కాలనీ ప్రజలు సర్పంచ్ కు విన్నవించారు. సత్వరం స్పందించిన సర్పంచ్ బోరు పాయింట్ల లో అదనపు పైపులు దింపించి నీటి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేశారు. అనంతరం పంచాయతీ సిబ్బంది తో అక్కడ ఉన్న చెత్త చెదారం ను పరిశుభ్రం చేయించారు. శ్రీరామ్ నగర్ ఏరియాలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డు మెంబర్ సునీల్, శ్రీను, వెంకటేష్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# మహిళల ఆర్థికాభివృద్ధికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లో గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు, యువతు భవిష్యతు భరోసా కల్పించేందుకు దేహాన్ని పద్ధతులు క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. మహిళలు, యువతులు ఆర్థికంగా వారి కాళ్లమీద వాళ్ళ నిలబడి కుటుంబాన్ని పోషించుకోవడంతో పాటు వారిలో మనో ధైర్యానికి దోహదపడుతున్నాయిఅందులో భాగంగా ప్రభుత్వం జిల్లాలోని ప్రతి కేంద్రంలోనూ ఏర్పాటు చేశారు. మార్కాపురం మండల కేంద్రంలోని పరిపాలయం భవనంలో అధికారులతోకలసి ప్రారంభించారు. అప్పటి నుంచి నేటి ఈ భవనంలోపున్నారు. 30 రోజులుపాటు ఈ శిక్షణ కొనసాగుతుంది. శిక్షణ తీసుకున్న వారికి కుట్టు మిషన్లు అందించనున్నట్లు తెలిపారు. బిసి యువతలు ఎంతో ఉత్సాహంగా వచ్చి కుట్టు శిక్షణను నేర్చుకుం టున్నట్లు అధికారులు తెలిపారు. చక్కగా శిక్షణ కేంద్రంలో కుట్టును నేర్చుకుంటున్న మహిళలు రింగులు కుట్టు చేయడు. హక్కులు, గుండీలు తదితర వాటిని నేర్పుతున్నట్లు తెలిపారు. వీరికి అవసరమైన సామగ్రిన ప్రభుత్వమే సమకూర్చుతుంది. 300 రోజుల శిక్షణ అనంతరం వారు సొంతంగా గ్రామాల్లో ఉపాధిని పొందుతూ మరికొందరికి శిక్షణ ఇచ్చుకోవచ్చని తెలిపారు.

# మత సామరస్యాన్నిదెబ్బ తీసేందుకేమూవ్మెంట్ ఫర్ పీస్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్ వెల్లడి


ప్రజభూమి మార్కాపురం



మార్కాపురందేశంలోమతసామరస్యం దెబ్బతీసెందుకు, సంబంధం లేని కాల్పనిక కథతో సినిమా తీసి ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నం చేసినందుకు డిప్యూటీ సీఎం పవణ్ కళ్యాణ్ మరియు మరో హరిహర వీరు మల్లు చిత్ర యూనిట్ పై కోర్టు సుమోటోగా స్వీకరించి కేసులు నమోదు చేయాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ కోరారు". వాస్తవాలకు పొంతన లేకుండా ఔరంగజేబు 16 వ శతాబ్దంలో గోల్కొండపై దాడి చేస్తే ..13వ శతాబ్దానికి చెందిన హరిహర వీర మల్లు తో పోరాడటం ఏంటని, ఇది పూర్తిగా నిరాధారమైన, అవాస్తవాలతో కూడిన సినిమా అని ఆయన దుయ్యబట్టారు. వాస్తవానికి ఔరంగజేబు 1687లో గోల్కొండను దండయాత్ర చేసినప్పటి ఆయన వయసు 60 సంవత్సరాలు పైనే.. హరిహర వీరమల్లు చనిపోయి అప్పటికి 200 సంవత్సరాలు అయింది.. మరి ఔరంగజేబు VS వీరమల్లు యుద్ధం ఎలా చేశారు?? చార్మినార్ 1591 లో కట్టారు... హరిహర వీరమల్లు 1355 లో చనిపోయాడు.. ఆ సినిమా లో చార్మినార్ దగ్గర యుద్ధం ఎలా జరిగింది..? ఇవన్ని కల్పితమైన, ప్రజల మనోభావాలను రెచ్చగొట్టి డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో చేసిన ప్రయత్నం మాత్రమే.. ఒక వర్గం వారిపై విషం కక్కుతూ తీసిన సినిమా మాత్రమే అని మేము భావిస్తున్నాం. పైగా సినిమా రిలీజ్ అయిన వెంటనే ఇది ధర్మం యుద్ధం ప్రారంభం అయినట్లు, సినిమాకూ నెగిటివిటి చేసే వారిపై దాడులు చేయమనడం అతని ఆలోచన విధానం అర్ధం చేసుకోవచ్చు. ఇటువంటి వాటిని వ్యతిరేకిస్తూ.. రాష్ట్ర ప్రజలు మతసామరస్యంతో కలిసి కట్టుగా ఉండాల్సిన అవ సరం ఉంది. కూటమి ప్రభుత్వం వెంటనే కల్పించుకొని సినిమాపై నిషేధం విధించాలని, సినిమా యూనిట్ మరియు పవణ్ కళ్యాణ్ హరిహర హరివిల్లు సినిమా కల్పితమైనదని ప్రకటించి, బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కమిటీసమావేశం..!

ప్రజా భూమి, చంద్రగిరి:




చంద్రగిరి నియోజకవర్గం, పాకాలలో సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ తలారి బాలశంకర్ ఆధ్వర్యంలోశుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సమావేశాన్నిజిల్లా సహసంయోజిక్ దామోదర్ రెడ్డి,జిల్లా ధర్మప్రచారక్ శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాకాల సహకన్వీనర్ హరినాద్,మండల కమిటీ సభ్యులు ఇరుగు గురుమూర్తి,రేణిగుంట కంద ధర్మ ప్రచారక్ సుబ్రహ్మణ్యంపాల్గొన్నారు. సనాతన హైందవ ధర్మ పరిరక్షణ,దేవాలయల,సంస్కృతాంధ్ర భాష పరిరక్షణ కొరకు,హిందూ యువ చైతన్యం కోసం మహా పాదయాత్ర సంకల్పించారు.ఇందులో భాగంగా ఆగస్టు 5వ తేదీ నుండి పూజ్య స్వామీజీ శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి పాదయాత్ర పాకాల మండలంలో నిర్వహిస్తారు.ఈ సందర్భముగా పర్యటన వివరాలను సేకరించి,పాకాల మండలంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి,ప్రతి వారం భజన,పౌర్ణమి సామూహిక హారతి,ఏకాదశి నగర సంకీర్తన,రెండవ శనివారం సత్సంగం గ్రామ ధార్మిక సమితులు ఏర్పాటు గురించి చర్చించారు.

# ఆగస్టు 1వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహవిశేష హెూమం టికెట్లు..!

ప్రజాభూమి, చంద్రగిరి:

తిరుపతి అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో టీటీడీ ప్రతి రోజు నిర్వహించే శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహం టికెట్లును ఆగస్టు 1వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేస్తారు.ప్రతి రోజు భక్తులకు కరెంటు బుకింగ్ ద్వారా 50 టికెట్లు, ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. భక్తుల విజ్ఞప్తి మేరకు ఆగస్టు 1వ తేదీ నుండి మొత్తం 200 టికెట్లు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది. భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. ఈ విశేషహెూమంలో రూ. 1600/- చెల్లించి గృహస్తులకు (ఇద్దరు) పాల్గొనవచ్చు. హెూమంలో పాల్గొన్న గృహస్తులకు రూ. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తారు.

# వ్యవసాయ రంగానికి చేసిన సేవలు అనన్యమైనవి

## వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



వ్యవసాయ రంగంలో రైతులకు చేసిన సేవలు బదిలీ అయిన సమయంలో తీపి గుర్తులుగా మారుతాయని వ్యవసాయ సంచాలకులు లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్జీవో హెూమ్ లో హిందూపురానికి బదిలీపై వెళ్లిన ఏడిఏ కృష్ణయ్యను, ధర్మవరం డివిజన్ నుండి బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారులు కృష్ణకుమారి రమాదేవి ఉదయ్ కుమార్ లను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. కృష్ణయ్య వ్యవసాయ రంగానికి చేసిన సేవలను వారు కొనియాడారు.వారి సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ధర్మవరం వ్యవసాయ డివిజన్ ఎరువు పురుగుల మందుల డీలర్లు తమ వందనాలలో పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారులతో తమ అనుబంధాన్ని పంచుకొని కొత్త ప్రదేశంలో మంచి జరగాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, కృష్ణయ్య సారు వ్యవసాయ రంగంలో ఎనలేని కృషి చేసి రైతుల వద్ద మంచి గుర్తింపు పొందడం నిజంగా అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ వ్యవసాయ అధికారులు, ఏవోలు,విహెచ్ఎలు,వి ఎస్ ఏ లు,వి ఏ ఏ లు,ఎంపీఈవోలు, డివిజన్ కార్యాలయ సిబ్బంది,ఎరువు దుకాణ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవోపేతంగా అర్జున తపస్మాన్

## సంతానం కోసం తపస్సుమాను కింద వరపడిన మహిళలు.

## 500 మంది భక్తులకు అన్నదానం.





ప్రజాభూమి,రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలోని చుట్టుగుంట రామాపురంలో శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహాభారత ఉత్సవాలలో భాగంగా అర్జున తపస్మాన్ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. దిగువ రామాపురం గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ కె ముద్దుకృష్ణారెడ్డి, అచ్చమ్మ దంపతులు అర్జున తపస్మాన్ కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉభయ దాతల స్వగృహం నుండి అర్జున తపస్మాను కార్యక్రమానికి పూజా సామాగ్రిని మంగళ వాయిద్యాలు, భక్త భజనలు, శ్రీకృష్ణనామ స్మరణల నడుమ ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఆలయంలో శ్రీ ద్రౌపదీ సమేత పంచ పాండవుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఎత్తైన తపస్మాను వద్ద శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి కళాకారుడు అర్జునుడు వేషధారణలో తపస్మాన్ ఘటంలో పోషించిన పాత్ర ప్రేక్షకులను అలరింపజేసింది. పాండవ మధ్యముడైన అర్జునుడు భవిష్యత్తులో జరుగబోయే కురుక్షేత్ర యుద్ధంలో గెలవడానికి శ్రీకృష్ణుడి సలహా మేరకు మహాశివుడిని ప్రసన్నం చేసుకుని అరివీర భయంకరమైన అస్త్రం పొందడానికి అడవులకు బయలుదేరి వెళ్లి తపస్సులో కూర్చుంటాడు.సాధుసన్యాసి రూపం. వచ్చినవాడు అర్జునుడేనా అన్న అనుమానం. సందేహం లేదు... విల్లు, విల్లంబులు ధరించాడు కాబట్టి అర్జునుడే. నిర్ణయానికి వచ్చారు.చంద్రగిరి నియోజకవర్గ, రామచంద్రపురం మండలం, చుట్టుగుంట రామాపురం ధర్మరాజుల మహాభారత ఉత్సవాల్లో శుక్రవారం ఆవిష్కృతమైన దృశ్యమిది. అతడి భక్తిని, శక్తిని పరీక్షించడానికి మహాశివుడు సంకల్పిస్తాడు. వరాహాన్ని సృష్టించి అర్జునుడి తపస్సు భంగం చేయడానికి ప్రయత్నిస్తాడు. అదే సమయంలో కిరాతుని రూపం ధరించి అక్కడికి వస్తాడు. ఒకవైపు పార్థుడు, మరోవైపు కిరాత రూపంలోని శంకరుడు వేసిన బాణాలు ఇరువైపులా నాటుకుని వరాహం ప్రాణం విడుస్తుంది. నావల్ల చనిపోయిందంటే, నావల్ల చనిపోయిందని ఇద్దరి మధ్య ఘర్షణ జరిగి, భీకర యుద్ధం చేస్తారు. చివరకు కిరాతుని రూపాన్ని విసర్జించి అర్జునుడికి మహాశివుడు ప్రత్యక్షమై మహిమాన్వితమైన పాశుపతాస్త్రాన్ని ప్రసాదిస్తాడు. ఈ ఘట్టాన్ని కిరాతీర్జునీయంగా వీధి నాటక ప్రదర్శిస్తారు. అర్జునుడి ఉన్నత తపస్సు లక్ష్యానికి ప్రతీకగా ఆకాశమెత్తు మానును నిలబెట్టి, దాన్ని ఆయన అధిరోహించే ఘట్టమే అర్జున తపస్మాన్. చివరిదాకా అధిరోహించిన అర్జున పాత్రధారి తనతోపాటు జోలెలో తీసుకెళ్లిన, విభూది పండ్లు, నిమ్మకాయలను అక్కడినుంచి నలువైపులా వెదజల్లాడు. ఈ నిమ్మకాయలకోసం భక్తులు ఎగబడ్డారు. పవిత్రమైనవిగా భావించే ఈ నిమ్మకాయలు తింటే సంతానం,కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మికం, అర్జున తపస్మాన్ ఉత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు వందల సంఖ్యలో వచ్చారు. ఉత్సవాన్ని తిలకించి ఆలయంలో ద్రౌపదీ సమేత పంచ పాండవులను దర్శించుకుని తరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సాటి ఎస్సీ ఎస్టీ నేతలను కించపరచడం మానుకో..!

## - మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజుకు.. గుంతకల్లు వైసీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ నేతల హితవు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



ఎస్సీ రిజర్వేషన్ కోటాలో మడకశిర నియోజకవర్గం నుండి కూటమి ఎమ్మెల్యేగా గెలిచిన ఎం.ఎస్. రాజు సాటి ఎస్సీ ఎస్టీ నేతలను కించపరుస్తూ మాట్లాడడం సరైనది కాదని గుంతకల్లు నియోజకవర్గం వైసీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ నేతలు హితవు పలికారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం గుంతకల్లు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుంతకల్లు పట్టణ వైసిపి ఉపాధ్యక్షుడు ఎస్ నవీన్ కుమార్, వైసిపి పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మోపూరి రాజశేఖర్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొనకొండ్ల అంజి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సత్యసాయి జిల్లా రామగిరి మండలం, ఏడు గుర్రాల పల్లి లో దళిత వర్గానికి చెందిన 14 ఏళ్ల మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన కారణంగా ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్నారు. ఈ విషయం తెలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ ఎస్టీ యువజన విభాగం నేతలు ఆ బాలిక ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తల్లి బిడ్డకు న్యాయం చేయాలని కోరేందుకు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి వెళితే పోలీసుల అడ్డుకొని అరెస్టు చేశారన్నారు. మడకశిరకు హెూం మంత్రి వంగలపూడి అనిత వస్తున్నారని తెలిసి ఆ మైనర్ బాలికకు న్యాయం చేయాలని ఉద్దేశంతో హెూం మంత్రి పర్యటనను అడ్డుకుంటామని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపునివ్వగా పోలీసులు అర్ధరాత్రి ఆయనతోపాటు ఎస్సీ ఎస్టీ నేతలు అందరిని గృహనిర్బంధం చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అలాగే మడకశిరలో హెూమ్ మంత్రి పర్యటన పురస్కరించుకొని జరిగిన బహిరంగ సభలో వైసిపి కి చెందిన ఎస్సీ ఎస్టీ నేతలను సన్నాసులు అంటూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. దళిత వర్గానికి చెందిన ఒక ఎమ్మెల్యే సాటి దళితులకు న్యాయం జరిగేలా చూడాల్సింది పోయి రైతుల పక్షాన నిలుస్తున్న వైసిపి నేతలపై అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అలాగే గురువారం నాడు అనంతపురంలో కొందరు టిడిపి నాయకులు ఇదే విషయమై మీడియా సమావేశంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్నారు. ఇప్పటికైనా ఒక ఎమ్మెల్యేగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ దళిత గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులను కించపరిచేలా వ్యాఖ్యానించడం మానుకోవాలని వారు ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు హితవు పలికారు. భవిష్యత్తులో ఇదే పద్ధతి అవలంబిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైసిపి యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్, పట్టణ అధ్యక్షుడు మనోజ్ కుమార్, మండల అధ్యక్షుడు శాంతా నాయుడు, ఉపాధ్యక్షులు షేక్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యుడు మైనుద్దీన్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.... సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

## -అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు

## -'సుపరిపాలనలో తొలి అడుగులో' నందమూరి వసుంధర దేవి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అభివృద్ధి... సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి హిందూపురం రూరల్ మండలం వీవర్స్ కాలనీలో, సాయంత్రం హిందూపురం పట్టణంలోని 8, 9 వ వార్డు పరిధిలో ఉన్న శ్రీకంఠాపురం, లక్ష్మీపురం తదితర ప్రాంతాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు హాజరైన వసుంధర దేవికి స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగున మహిళలు వసుంధరకు హారతులు ఇచ్చి స్వాగతించారు. వసుంధర దేవి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమం అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ప్రజలకు పనిచేసే ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థికంగా ఎంత నష్టపోయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప, బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రూరల్ అధ్యక్షులు రాము, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, వార్డ్ కౌన్సిలర్ మంజుల, నాయకులు దుర్గా నవీన్, చంద్రమోహన్ యాదవ్, అంజి, శ్రీ దేవి, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో పాటు బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దృఢత్వంతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని ఇస్తాయి:మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





క్రీడలు శరీర దృఢత్వంతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని ఇస్తాయి అని మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తారకరామాపురం క్రీడా మైదానంలో పది రోజులుగా జరుగుతున్న క్రీడా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా కోచ్ రాజశేఖర్,పృధ్వి మాట్లాడుతూ, తారకరామపురం,క్రీడా కేంద్రంలో 10 రోజులుగా జరుగుతున్న స్కూల్ క్రికెట్,కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్స్ తో ముగిశాయి అని తెలిపారు.కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్స్ బాలికల విభాగంలో ఎంపీఎల్ బాలికలు ఉన్నత పాఠశాల కొత్తపేట విజేతలు కేజీబీవీ బాలికల పాఠశాల రన్నర్స్ కాగా,బాలుర విభాగం లో మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట విజేతలు జడ్పీ హైస్కూల్ గొట్లూరు రన్నర్స్ , క్రికెట్ టోర్నమెంట్ లో బాలికల విభాగంలో మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట విజేతలు ఏపీ మోడల్ స్కూల్ రన్నర్స్,బాలుర విభాగం లో మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల కొత్తపేట విజేతలు ఏపీ మోడల్ స్కూల్ రన్నర్స్ గా నిలిచాయి అని తెలిపారు.అనంతరం విజేతలకు హరీష్ బాబు చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు రాంప్రసాద్ , పద్మశ్రీ ,వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలభైరవస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు

## పెద్ద ఎత్తున కూష్మాండ దీపోత్సవం, అన్నదాన కార్యక్రమాలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్నశ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య కూష్మాండ దీపోత్సవం సాగింది.పూజారి ధనుంజయ ఆధ్వర్యంలో స్వామి వారిని విశేషంగా అలంకరించారు. ఆలయంలో దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. అలాగే కంకదారణ కార్యక్రమం కూడా కొనసాగింది. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి,కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి,ఇతర దిష్టి దోషాలు తొలగి అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. భైరవుని వద్ద పూజించిన కంకణాలు రక్షగా ఉంటాయని భక్తులు తెలిపారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677